Reg. No. 1118. అడిషనల్ రేటు అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. Andhra Patrika Madras, Saturday, 28-8-43 No. 126

ఆరువారాల్లో బర్మాపై దండయాత్ర? యుద్ధానంతరం బర్మా స్వపరిపాలన : బ్రిటిషుమంత్రి సూచన

న్యూయార్కు, ఆగస్టు 27:—

వర్షాకాలం ముగిసేసరికి అనగా రమారమి ఆరువారాల్లో బర్మాపై దండయాత్ర సాగించటం అసాధ్యం కాదనీ, యుద్ధానంతరం బర్మా స్వపరిపాలనకు ఎదురుచూడవచ్చుననీ, జర్మనీకంటె జపానును ఓడించటమే ఎక్కువ కష్టమనీ బ్రిటిషు ప్రచార శాఖామాత్యుడైన బ్రెండన్ బ్రాకెను పత్రికాప్రతినిధులతో సూచించారు. వీరు క్విబెకు చర్చల్లో పాల్గొన్నారు.

క్విబెకు చర్చలలో పాల్గొన్న బ్రిటిషు మంత్రియగు బెండన్ బ్రాకెనుగారిని "బర్మాలో వర్షాకాలము ముగియునప్పుడు అనగా ఆరువారాల కాలములో బర్మాపై దండయాత్ర సాధ్యమా? అపని సాగింపవలసి యున్న మౌంటుబాటన్ గారు ఉద్యోగ భార స్వీకరణమునకు ముందు దారి లోకను వైనాలో దిగనున్నారు కదా. ఇందువల్ల ఆలస్యము కాదా" అని అడుగగా, "విమానములమీద ప్రయాణము ఎంతసేపు" అని బ్రాకెనుగారు బదులు చెప్పిరి.



జర్మనీకన్న జపానును ఓడించుట కష్టం

బ్రాకెనుగారు తమ చుట్టు మూగియున్న పత్రికా విలేఖరులతో ఇంకా ఇట్లు చెప్పిరి. "జర్మనులకన్న జపానువారిని ఓడించుటే ఎక్కువకష్టం. కాని వారిని ఓడించి తీరెదము. నిరాయుధులను మన పౌరజనమునే కాక స్త్రీలను పిల్లలను గూడ వారు క్రౌర్యమునకు లోనుజేసిరి. ఆ పాపఫల మనుభవించుకాలము రాగలదు. తమ రాక్షస కృత్యములకు వారు యుద్ధరంగములో బ్రిటను అమెరికా ఆస్ట్రేలియా న్యూజీలాండు సైనికులకు జవాబు చెప్పవలసి యుండును

బర్మాకు స్వపరిపాలన?

బ్రిటిషు సామ్రాజ్యముతో చేరికకు బర్మా ఆశపడుచున్నది. యుద్ధానంతరం స్వపరిపాలన బడయుటకై బర్మా ఎదురు చూడవచ్చును. బ్రిటిషు సామ్రాజ్యాంతర్గతమగు ఇతర దేశములు కూడ స్వపరిపాలన అనుగమ్యస్థానమునకు ముందుకు పాగుచున్నవి."

బర్మాద్వారా చైనాకు సహాయము

మౌంటు బాటన్ నియామక ప్రాముఖ్యమును వాషింగ్టన్ పోస్టు అను అమెరికన్ పత్రిక యిట్లువివరించెను: "బర్మాద్వారా తప్పితే చైనాకు సేనలు సప్లయిలుపంపి సహాయపడుటకు వీలులేదు. బర్మాద్వారా చైనాకుపోవు రోడును మున్ముందు వశముచేసికొనవలెను. సముద్రమార్గముగాను భూమార్గముగాను చైనాతో కలయికకు మార్గ ముండుట అత్యంత శ్రేయోదాయకము. బర్మాలో ప్రవేశించి బర్మా-చైనా రోడును స్వాధీనపరచుకొను సామర్థ్యముగల సేనాని మౌంటు బాటన్ గారే. పెక్కు కాల్బలములు, విమానదళములు, నౌకాదళములు చాలా కలసికట్టుగా అత్యంత భీషణమగు ప్రయత్నము చేయవలసియుండును. ఇంతవరకు యుద్ధంలో యెక్కడ జరుగనటువంటి ఘోరయుద్ధము బర్మాలో సాగించుటకు సిద్ధముగా నుండవలెను. ఇందుకు బలయుక్తులు, అసమర్థము మౌంటుబాటన్ గారికి విశేషముగా కలవు."

ఇంకను చర్చిలు రూజ్వెల్టు సంభాషణలు

చర్చిలు రూజ్వెల్టుగార్ల సంభాషణలింకను ముగిసినట్లులేవు. అమెరికా సంయుక్త రాష్ట్రములు ముఖ్యపట్టణమగు వాషింగటనులో చర్చిలుగారు రూజ్వెల్టుగారిని కలసికొనగలరు. చర్చిలుగారి రేడియో ఉపన్యాసము పై మంగళవారం నాడు.

బ్రిటిషు అమెరికను రెడ్ క్రాస్ దళముల సమావేశము వాషింగటనులో పై నెలలో జరుగును. ఫిలిప్ చెట్వుడ్ గా రధ్యక్షత వహింతురు. జపానువారిచేతిలో ఖైదీలుగా నున్నవారికి మందులు ఆహారపదార్థములు పంపుటకు అనుమతించవలసినదని జపాను ప్రభుత్వముపై ఒత్తిడి తెచ్చుటకు నిర్ణయములు జరుగును. హాంకాంగు ఆక్రమణ తర్వాత జపానువారు క్రూరకృత్యములు సలుపలేదని చెట్వుడ్ గా రెరిగించిరి.

మౌంటుబాటన్ గారు చైనాకు వచ్చి, బర్మాపై బ్రిటిషుదండయాత్రకు చైనావారు పీనిగముగా సాయపడవలెననుటనుగూర్చి చర్చలు చేయగలరు. బర్మా దండయాత్రలో పాల్గొను చైనాసేనలు మౌంటు బాటన్ గారి ఆధిపత్యమునే ఉండునని ఒక సైనికాధికారి పత్రికావిలేఖరుల సమావేశంలో తన అభిప్రాయము వెలిబుచ్చెను. జపానుపై దాడి తీయుటకు కాలమువచ్చినది కనుకనే మౌంటు బాటన్ గారి నియామకము అవసరమయ్యెనని చెప్పెను.

భారతదాస్య విమోచన భారం భారతీయులదే

బెర్నార్డుషా అభిప్రాయం

లండను, ఆగస్టు 27:—

భారతస్వాతంత్ర్యాన్ని గుర్తించటానికి కూడిన అంతర్జాతీయ సమితిలో చేరటానికి జార్జి బెర్నార్డుషా నిరాకరించాడు. దానికి కారణాలు చెబుతూ కార్యదర్శికి ఇల్లా వ్రాశాడు. "నేను ఆప్రత్రంలో సంతకం చెయ్యలేను. భారతదేశం స్వపరిపాలిత దేశంగాను, స్వతంత్రదేశంగాను విరాజిల్లాలని కోరవారిలో నేనొకణ్ణి కావచ్చు. అయితే దేశదేశాలకు మధ్య స్వాతంత్ర్యం నిలవస్తుందని ఎవరు చెప్పగలరు? దేశానికి దేశానికి మధ్య స్నేహసంబంధం శాంతిసద్భావం, బలకరిస్వాతంత్ర్యాన్ని ఇంకొకరుగౌరవించటం అవశ్యం అనుసరణీయం. ఇక భారతీయులు స్వంత వ్యవహారం నాస్వవ్యవహారం ఎల్లా అవుతుంది? భారతవ్యవహారాల్లో నేనోక్యం చేసుకోవటం మర్యాదకాదు. భారతదాస్యాన్ని భారతీయులే బాపుకోవాలి భారతయుద్ధాన్ని భారతీయులే గెలవాలి.

మద్రాసులో బియ్యం రేషనింగు

సెప్టెంబరు 5 తేది నుంచి అమలుజరుగును

మదరాసు, ఆగస్టు 28:—

మదరాసునగరంలో బియ్యం రేషనింగు సెప్టెంబరు 5-వ తేదీనుండి ప్రారంభించుటకు ప్రభుత్వంవారు నిశ్చయించినట్లు ప్రకటించిరి.

రేషనుకార్డులు పంచుట పూర్తిఅయినది ఎ. ఆర్. పి. లెక్కలలో నమోదు అయి యిండ్లలో లేనివారికి మాత్రం అందలేదు. హోటల్సు మున్నగు ఎస్టాబ్లిషుమెంట్సుకి పౌరసరఫరా సరిగా పూర్తికానందున కార్డులు అందరికి యివ్వలేదని తెలియుచున్నది.

మతవిధులకు అదనంగా బియ్యం యివ్వబడును

స్వంతబియ్యం దిగుమతి రేషను పరిమితివరకే

మదరాసు ప్రభుత్వం అడ్వైజరు శ్రీ ఎస్. వి. రామమూర్తిగారు నేడు పత్రికా ప్రతినిధులకు, మదరాసు బియ్యం రేషనింగు విధానంలో యితరవల ప్రభుత్వంవారు గావించిన నిర్ణయములను వివరించి చెప్పిరి.

నగరానికి కావలసిన బియ్యం యిపుడున్నవి. సంపకం అయిపోయిన తరువాత పచ్చిబియ్యం నెల్లూరు జిల్లానుండి (మొలకలూరులు), ఉప్పుడు బియ్యం తంజావూరు, ద. అర్కాటులు నుండి తెప్పించబడును. పచ్చిబియ్యం 3000, టన్నులు, ఉప్పుడు బియ్యం 6000 టన్నులు, తంజావూరు నుండి 2000 టన్నులు దిగుమతి చేయబడును. సెప్టంబరు 5 నుండి రేషనింగు ప్రారంభమయినానక, చిల్లర వ్యాపారస్తులవద్ద ఒకవారం సరకు అదనంగా నిలవయుంచుటేకాక, ప్రభుత్వ గిడ్డంగులలో ఒకవారం సరకు నిలవయుంచబడును. దీనిని బహిరంగపరాకు అందురు, రవాణా సౌకర్యాలు వానమండిగాని యింకెందువల్ల నైనగాని చెడినచో సప్లయి పరచు విషయమై అనుసరింపవలసిన విధానమును నిర్ణయించును.

ఈవిధంగ దరఖాస్తులు పంపబడిన వర్తకులవద్ద నిలవయున్న బేళ్లవిషయమును, దరఖాస్తులపై ఉత్తరువులు వచ్చువరకు వాటికి బట్టలు నూలు కంట్రోలు ఆర్డరు అనువర్తింపదు. దరఖాస్తు పంపినమ్మట తగు ధర వచ్చినచో వర్తకుడు సరకు అమ్మవిషయమై ఎట్టి ఆక్షేపణలేదు.

(4 వ పేజీ చూడుడు)

రాజగోపాలాచారి లండను రావాలి

భారతసమస్యా పరిష్కారంవిషయమై లండను అభిప్రాయం

లండను, ఆగస్టు 27:—

లండనునుంచి ఒక ప్రత్యేకవిలేఖరి ఇల్లా వ్రాస్తున్నాడు:—

ముందు చూపుగల సంపాదకులు కొందరు భారతదేశంలో ప్రజాబాహుళ్యతతో జాతీయ ప్రభుత్వం నెలకొల్పి బర్మాపై సంరంభం సాగించటం ఉత్తమం అంటున్నారు.

మౌంటుబాటన్ ఛార్జి తీసుకొనేముందు భారతసమస్య పరిష్కరించవలెనని రాజకీయవర్గాలవారు ఇప్పుడు గుర్తిస్తున్నారు. ఇంతకన్న మంచి తరుణం రాదు.

క్రిప్సు రాకమాట?

క్రిప్సు ఆరోగ్యం బాగుండలేదు. ఆయన ఇక్కడ ఉండటం అగత్యంలా కనిపిస్తుంది. అందువల్ల రాజాజి కోరినట్లు ఆయన ఇండియాకువచ్చే ఆశలు అట్టే కనిపించడంలేదు

రాజగోపాలాచారి లండను రావాలి

పలుకుబడిగల పెద్దలు కొందరు శ్రీ రాజగోపాలాచారి విమానంపై లండను వస్తే బాగుంటుంది అంటున్నారు.

'డెయిలీ మెయిల్'

"ఇండియా అడిగేమనిషి ఇతడే.—ఇతని నియామకంతో ఇండియా అంతా ఉత్తేజకరమైపోతుంది" అని డెయిలీమెయిల్ ఆరంభించేసింది. లక్షలాదిప్రజలు ఇండియాలో మౌంటుబాటన్ నియామకంతో సంతుష్టులౌతారని దాని తాత్పర్యంగాబోలు.

కౌంటు బాటన్ నియామక తాత్పర్యం

వర్షపవనాలు పోయాక ఇండియా సింహళదేశాలనుంచి బర్మాపై జరిపే దండయాత్రకు లార్డు మౌంటు బాటన్‌కు సైన్యాధిపత్యాన్ని కట్టబెట్టిన విషయాన్ని అమెరికను పత్రికలు పెద్దగా ప్రకటించాయి. బర్మా, మలయా, సింగపూరులను తిరిగి వశపరచుకోవటానికి భూమార్గాన సముద్రమార్గానపోయి యుద్ధం చెయ్యాలని అవి నొక్కి చెప్పాయ్. తూర్పు ఆసియా యుద్ధాన్ని గూర్చి అంత చెప్పిన అమెరికన్ పత్రికల్లో ఒక్కటీ గూడా భారత స్వాతంత్ర్యం ప్రాధాన్యవ్యూహంతో పనిచేసుకొని వున్నదని ఒక్కమాటకూడ చెప్పనపాపాన పోలేదు. ఇండియా ప్రాధాన్యం సైనికంగా వాళ్లకు కనిపిస్తోందే గాని రాజకీయంగా మాత్రంకాదు!

స్వెస్కును స్వాధీనపరచుకొని రష్యనులు డినీపరువంకకు పురోగమిస్తున్నారు

మాస్కో, ఆగస్టు 27:—

యూక్రేనులో ఖార్కావునుండి పడమరగా నీపరునదివరకు పురోగమనము, తూర్పున స్టాలినో వంకకు పురోగమనం, సోవియటు సేనల ముఖ్య ప్రయత్నములై యున్నవి. మాస్కోరంగ దక్షిణభాగమున ఓరెలుకు నైరృతిగా జర్మనుల ముఖ్యస్థావరమగు సెవెస్కుగారికి లోబడెను. ఈ సంగతి రష్యను ప్రకటనలోస్పష్టము గాకలదు.

జర్మనుప్రకటన ఓరెలుకు నైరృతిగా యుద్ధం సాగుచున్నదని మాత్రము చెప్పెనుగాని సెవెస్కు పతనమును నెల్లడించలేదు.

యూక్రేను రంగం

యూక్రేనులో ఖార్కావుకు పడమర పోల్టావానుండి కీవుకుపోవు రైలుమార్గమును పట్టి పోయుటకు రష్యనులు యత్నించున్నారు. కీవును చేరుకొనుటయనగా డ్నీపరునదిని చేరుకొనుట. కీవు డ్నీపరు నదిమీదనున్న నగరము.

డ్నీపరు నదివంకకు త్రోసికొనిరచ్చు రష్యను సైనిక సమూహములను ఎట్టయినను నిలవరించుటకు జర్మను అపారబలములను తెచ్చుచున్నారు. వారి టాంకుదళములు విశేషముగా ప్రచ్చుచున్నవి. తిమవంకక్తులలో దూరి సందుచేసికొన్న సోవియటు సేన యొక్క పార్శ్వభాగములపై తిరుగబడుచున్నారు. అప్పటికిని రష్యనుల ఉరవడి తగ్గుటలేదు.

ఖార్కావుకు పడమర కాటిల్వా అను ముఖ్యమైన పట్టణమును శత్రువు ఖాళీ చేసెను.

ఖార్కావుకు 50 మైళ్ల నైరృతిగాగల క్రాస్నోగ్రాడువంకకు ఒక సోవియటు సేన ఇసెలునది లో యమీదుగా ఎత్తివచ్చుచున్నది. ఖాళీ స్థలములు లేక దారి పొడుగునా, గ్రామములు గృహములు ఉండుటవల్ల ప్రతిగృహమును ఒక చిన్న కోటగాచేసికొని జర్మనులు స్థెయిర్యముతో పోరాడుటకు మంచి అవకాశ మున్నది.

డ్నీపరునది ఇప్పుడు సోవియటు బలములకు 60 మైళ్ళ దూరము మాత్రమే.

ఖార్కావుకు పడమర సుమారు మీ కీతిగా సాగుచుండగా, ఖార్కావు పొర్పున, ఆగ్నేయ దిశగా ఉన్న స్టాలినోపైకి దూకుటకు ఒక రష్యను సేన ఉంకించుచున్నది.

దక్షిణాఫ్రికాలో భారతీయులు, తెల్లవారు

వెనుక చర్చించెప్పినమాటలు

డర్బాన్, ఆగస్టు 27:—

నేటాల్ ఇండియన్ కాంగ్రెసుకు చెందిన ఎ. ఐ. కాజీగారు "నేటాల్ మెర్క్యురీ"కి ఇల్లావ్రాస్తున్నాడు. "కెన్యాలో తెల్లవాడు తిండిసంపాయించుటలేనిచోట భారతీయుడు సాహసించి చొరబడి వాణిజ్యాన్ని పెంపొందించి, రవాణాదార్లను వ్యాప్తిచేశాడు. తీరప్రదేశాన, లోపలగూడా ప్రయోజనకరమైన పరిశ్రమలకు దారిచూపి పైకితెచ్చాడు. లోకం మంచిని ఎంచి అల్లా స్థావరం ఏర్పరచుకొన్న భారతీయుణ్ణి, పెకలించి స్థానభ్రష్టుణ్ణి చెయ్యటం మర్యాదగల ప్రభుత్వానికి పాడియా? అని ఒక మహారథుడు అడిగాడు. అతడు నేటలోగాదు, కొన్ని ఏండ్లక్రితం విన్‌స్టన్ చర్చిల్ చెప్పిన మాటలివి. నేటాల్ మెర్క్యురీ ఆ మాటలు మననంచెయ్యటం మంచిది."

యుద్ధం 1944 లోగా ముగియుట సందేహం

స్మట్సునేనాని అభిప్రాయం

లండను, ఆగస్టు 26:—

దక్షిణాఫ్రికా యూనియను ప్రధాని జనరలు స్మట్సుగారి వాళ్ళ రాయిటరు కొసగిన ప్రత్యేక సంప్రదింపులో యిట్లు తెలిపిరి. యుద్ధ మింకా కొంత కాలము సాగును. 1944 సంవత్సరము లోగా ముగియునని గాకు నమ్మకంలేదు. ఇకమీద యుద్ధ గతి ఏ రీతిగా నుండునన్నే సంగతి తెలిసిలోటానికి క్విబెకు సమావేశాన్ని ప్రశ్నించవలెను. యుద్ధ వ్యూహమంతా అక్కడ నిర్ణయమై యున్నది. ఇటలీ యిక యుద్ధములో లేనట్లే అనుకోవలెను. అది చాలా కష్టస్థితిలో నుండుటవల్ల యితర శత్రుదేశాలకు దానివల్ల ఎట్టి సహాయ ముండదు.

ఆల్జియర్సు మీద శత్రువిమానదాడి

విశేష ప్రతిఘటన

లండను, ఆగస్టు 27:—

శత్రువిమానాలు యీవారం ఉదయం ప్రొద్దు పొడవక పూర్వం అల్జియర్సుపై గాడి జరుప యత్నించెను. వాటిలో మూడింటిని మనవారు కూల్చివేశారు. శత్రు బాంబులవల్ల అతిస్వల్పనష్టం కలిగెను.

మౌంటు బ్రాటన్ చుంకింగు ప్రయాణం

ఛాంగేషేకుతో సంప్రదింపులు

వాషింగ్టను, ఆగస్టు 27:—

ఆగ్నేయ ఆసియా నూతన సేనాధిపతి లార్డు మౌంటుబాటన్ యెక్కడికో వెళ్లాడు. ఆచోటు తెలపటానికి వీలులేదట.

వెళ్ళటానికి ముందు మిత్రపైనికాధికార్లు చాలమందితో మాట్లాడాడు.

చుంగుకింగ్ ప్రయాణం

ఇవాళగాని రేపుగాని మౌంటుబాటన్ లండను వెళుతున్నాడు. చుంకింగు చేరాక చాంగ్‌కై-షేక్‌తో వ్యూహాన్ని గూర్చి చర్చిస్తాడు. బర్మా సంరంభానికి గాని, ఆగ్నేయ ఆసియా పోరాటానికి గాని చైనా సేనలు యెంతవరకు తోడ్పడతాయో తెలుసుకోవచ్చు. బర్మా, ఇండియా, చైనాలలోని అమెరికన్ ధూపాసైన్యాలకు నాయకుడైన లెఫ్టినెంటు జోసెఫ్ స్టిల్వెల్, లార్డుమౌంటు బాటన్ గారికి డిప్యూటీ సేనాధిపతిగ ఉంటారు. ఇందువల్ల అదివర కేర్పడికొన్న ప్రతిబంధకాలు తొలగ గలవు.

సిసిలీ ఖాళీచేసినపుడు అక్షనావలనష్టాలు

లండన్, ఆగస్టు 27:—

సిసిలీనుండి ఆగస్టు 5 మరి 17 తేదీల మధ్యకాలంలో సైనికులనుఖాళీచేసిన అక్షనావలలో 306 నావలను మన విమానాలు నాశనముచేసెను, లేదా నష్టపరచెనని అధికారికత్వా తెలుపబడుచున్నది.

బెంగాల్ ఆహారసమస్య: పరిష్కారప్రయత్నం

క్షుధార్తులు

నిన్న 26 వ తేదీని కాంబెలు ఆసుపత్రిలో 31 మందిని బెహాలా ఆసుపత్రిలో 45 నుండిని క్షుధార్తును చేర్చారు. కాంబెలు ఆసుపత్రిలో వున్నవారిలో 18 మందిన్నీ బెహాలా ఆసుపత్రిలో వున్నవారిలో ముగ్గురున్ను నిన్న చనిపోయారు. కాంబెలు ఆసుపత్రినుంచీ 20 మందిని బెహాలా ఆసుపత్రినుంచి 8 మందిని నిన్న వారియిళ్లకు పంపేశారు. అని ప్రచురణశాఖ డైరెక్టరు ప్రకటించాడు.

కలరా టైఫాయిడు వ్యాధులు

కలకత్తా కార్పొరేషను హెల్తు ఆఫీసరు యీలాగు వక ప్రకటన చేశాడు. కలకత్తా నగరంలో కలరా వ్యాధి యింకా చాలా తీవ్రంగానేవుంది. టైఫాయిడు జ్వరంవల్ల బాధపడుతున్న వారి సంఖ్య కూడా చాలా అధికమవుతూ వుంది. గనక తమ ప్రాణాలను రక్షించుకోవడం నిమిత్తము ప్రజలందరున్ను వెంటనే కలరా, టైఫాయిడు టీకాలను వేయించుకోవలెను.

విందుల నిషేధం

ఇండియా దేశరక్షణ నిబంధనల ప్రకారం బెంగాలు ప్రభుత్వంవారు యీరీతిగా ఒక వుత్తరువుచేశారు. కలకత్తానగరంలోను ఫార్టరీలు మిల్లులు మొదలైన పరిశ్రమాలయాలు వుండే ప్రాంతాలలోను విందులను చేయగోరే వారు ముందుగా సివిలు సప్లయిలు రీజనలు కంట్రోలరు వద్దనుంచి గాని జిల్లా మేజస్ట్రేటు వద్దనుంచి గాని పెరిమిట్లున్ను పొందితేతప్ప ఏ రోజున సైనా మతసంబంధమైన సంతర్పణలనుగాని సాంఘిక సంబంధమైన విందులనుగాని జరిపేయడల ఆ విందులకు 50 మంది కంటె హెచ్చుగా అతిథులను పిలువగూడదు. ఈ వుత్తరువు ఈనెల 30 వ తేదీనుంచి అమలులోకి వస్తుంది.

యుద్ధం ముగిసేవరకు భారతవరిష్కారం ఆగాలి

(:)

బ్రెండెన్ బ్రాకెన్ ప్రకటన

న్యూయార్కు, ఆగస్టు 28:—

నేటిదినం పత్రికా ప్రతినిధుల సభలో భారతదేశము విషయమై అడుగబడిన ప్రశ్నకు ప్రత్యుత్తర మిచ్చుచు బ్రిటను ప్రచురణశాఖమంత్రి బ్రెండను బ్రాకనుగారిట్లు చెప్పిరి:— యుద్ధము ముగియువరకు భారతదేశపు రాజకీయ సమస్యలగూర్చి చర్చించుటకు వీలు లేదు. కాని భారతదేశము విషయమై బ్రిటిషు ప్రభుత్వమువారు గావించిన వాగ్దానము లన్నియు సంపూర్ణముగ పాటింపబడును. భారతదేశము ఒక ప్రధానమైన యుద్ధకేంద్రము. ఈకారణమువల్ల భారతదేశంలో రాజకీయ వివాదాలను పెంపొందించి తద్వారా యుద్ధకృషికి ఆటంకాలు కలుగచేయుట తగిన కార్యంకాదు.

నిరాధారుల సమస్య

కలకత్తా, ఆగస్టు 27:—

బెంగాలులో యితర ప్రాంతాలనుంచి నిరాధారులైన ప్రజలు ప్రతిరోజూ కలకత్తా నగరంలోకి వందలకొలదిగా వస్తున్నారు. ఈ సమస్యను గురించి ఆలోచించడానికి మంత్రివర్గంవారు రేపాళ ఒకసభను జరిపారు. ప్రభుత్వంవారి అన్ని శాఖల అధికారులున్నూ గూడా యీ సభకు వచ్చారు. కలకత్తాలో నిరాధారుల సమస్యను గురించి వీరు యిష్టాగోష్టిగా చర్చించి చాలా ముఖ్యమైన నిర్ణయాలను చేశారు.

నగరంలో ధర్మాత్ములైన వారు చాలా చోట్ల చలివేంద్రాలను యేర్పరిచారు. వీరు నిరాధారులకు ప్రతిరోజూ నా జావను పోస్తున్నారు. దీనికి కావలసిన నూకలు మొదలైన వాటిని ప్రభుత్వంవారు వీరికి సప్లయి చేస్తున్నారు. వీటిలో 62000 మంది ప్రతిరోజును జావతాగి బ్రతుకుతున్నారు. నగరంలో పౌరులు 20000 మంది కి తిండి పెడుతున్నారు. వీరిలో స్త్రీలున్ను బిడ్డలున్ను మిక్కిలి హెచ్చుమందివున్నారు. నిరాధారులైన కార్మికులున్ను బిచ్చగాండ్రున్ను కూడా వీరిలోవున్నారు. వీరిలో చాలామందిని వీలైనంతవరకు వారివారి స్వస్థానాలకు పంపించి వేయవలెనని యీ సభకు వచ్చిన వారందరున్ను అంగీకరించారు. ఈ సభలో యీ దిసువ నిర్ణయాలు జరిగాయి

నిర్ణయాలు

(1) 2000 మందికి చికిత్స చేయడానికి కొత్తగా ఆసుపత్రులను యేర్పరిచారు. వీటిలో రోగులనందరిని యీ ఆసుపత్రులకు

(4..వ పేజీ చూడుడు)

ఆల్జియర్సు మీద శత్రువిమానదాడి

విశేష ప్రతిఘటన

లండను, ఆగస్టు 27:—

శత్రువిమానాలు యీవారం ఉదయం ప్రొద్దు పొడవక పూర్వం అల్జియర్సుపై గాడి జరుప యత్నించెను. వాటిలో మూడింటిని మనవారు కూల్చివేశారు. శత్రు బాంబులవల్ల అతిస్వల్పనష్టం కలిగెను.

THE MARSHALL "HINDUSTAN" COLD-STARTING CRUDE OIL ENGINE



BUILT IN INDIA OF FINEST MATERIALS AND WORKMANSHIP

కొనటకు ఖర్చు తక్కువ. పని చేయించుటకు ఖర్చు తక్కువ.

పంపింగుయంత్రములు, పిండిమరలు, వడ్లమిల్లులు, నూనెమిల్లులు వగైరాలు డ్రైవింగుకు కొద్దిపవర్ యూనిట్ గల హిందూస్థాన్ ఇంజన్లు శ్రేష్ఠమయినవి.

MARSHALL SONS & CO (INDIA) LTD.

CALCUTTA · BOMBAY · MADRAS · CAWNPORE · KARACHI · LAHORE · RANGOON

BANISH ASTHMA by smoking

GRIMAULT's CIGARETTES

గ్రిమాల్టు అండ్ కంపెనీ ఇండియన్ సిగరెట్లను కాల్చి ఉబ్బసము పోగొట్టుకొనండి.

SOLE DISTRIBUTORS FOR INDIA · SMITH STANISTREET & CO. LTD.

CALCUTTA · BOMBAY · AMRITSAR · LUCKNOW

కావలెను

చీరాల మిషన్ ఆస్పత్రిలో, ఎల్. ఎం. పి. గ్రేడ్, తెలుగు లేడీ డాక్టరు కావలెను. అవివాహితయై కొన్ని సంవత్సరాల అనుభవంగలవారికి ప్రాముఖ్యత నివ్వబడును. వివరములకు ఫిజిషియన్ మేనేజరునకు వ్రాసికొనవచ్చును.

నోటీసులు

మద్రాసు స్మాల్ కాజు కోర్టు
సూటు నెం. 1756 ఆఫ్ 1943
వాది:—వి. ఎస్. రాజగోపాలన్.
ప్రతివాది:—మద్దాలి వెంకటరమణయ్య, సంటూరు.

మీపైన రు 73-8-0 లు ఖర్చులతో సహా రాబట్టుకునే నిమిత్తమై చేసిన యీ దావా 31-8-43 తేదీన ఉదయం 11 గంటలకు 3-వ జడ్జిగారి యెదుట విచారణకు వాయిదా వేయబడినదని యిందుమూలముగా తెలియజేయడమైనది.

పి. రాధాకృష్ణయ్య,
వాది తరఫు అడ్వకేటు.

పశ్చిమ గోదావరిజిల్లా అఫిషియల్ రిసీవరుగారి కోర్టులో
I. P. 216/33.
వేలం వాయిదా 27-9-43.

అన్నాల్వెంటు వడ్లపట్ల కొండయ్య వగయిరాలతాలూకు ఏలూరుతాలూకా కొవ్వలిగ్రామములోని భూములు పెంకుటిల్లు స్థలములు మరిన్ని ఏలూరులోని ఖాళీ స్థలము వగైరాలు ది 27-9-43 తేది పగలు 3 గంటల లగాయతు ఏలూరులో పశ్చిమ గోదావరిజిల్లా అఫిషియల్ రిసీవరుగారి కోర్టులో వేలం వేయబడును. ఆస్తులయొక్క తదితరాలు, ధరలు మొదలైన యావత్తు వివరములు కోర్టులో తెలుసుకొనవచ్చును.

ఏలూరు, ది 26-8-43. } ఐ. విష్ణురావు, అఫిషియల్ రిసీవరు, పశ్చిమ గోదావరిజిల్లా

కావలెను

గొప్పరకము సిగరెట్లు, బూట్ పాలిష్, సిరా, పెట్రోలు, & కిరోసిన్ బిళ్లలు, మంచిపూలు, గడియారాలు వగైరాలకు ప్రతిపట్టణములోను ఏజెంట్లు, సబ్ స్టాకిస్టులు, ఆర్గనైజర్లు ఇన్‌స్పెక్టర్లు కావలెను పరతులు వగైరాలకు వ్రాసి తెలిసికొనుడు. F 1 (2-85)
FEDERAL INDUSTRIES,
P. B. 330, LAHORE.

—:జాతకఫలములు:—
జనన తేది, జనన కాల ఘడియలు, ప్రస్తుత వయస్సుతో 2 అరచేతుల ముద్రలు పంపినచో జాతకుని ఆయుర్భాగ్యములు; కళత్రసుఖము, సంతానము, ఉద్యోగము మొదలగు 24 ఫలములు వ్రాసి రు 2-4-0 లకు వి. పి. గా పంపెదము. 5 ప్రశ్నలకుగాని, 1 సం॥వరకు మాసవారీ ఫలములకుగాని రు 1-4-0 అగును. ఆకెళ్ల వేంకటశాస్త్రి, గోపాలపురము, (పశ్చిమ) తణుకు, తూర్పుగోదావరిజిల్లా.

తమించండి—
ఆరోగ్యానికి అంతశ్శుచి అత్యావశ్యకం



ANDREWS
LIVER SALT
ఆండ్రూస్ లివర్ సాల్ట్

"లివరెక్స్"
పిల్లల కడుపులో బల్వ్యాధికి

గంటలపంచాంగం

స్వభాను నం॥ శ్రావణ బ॥ చతుర్దశి
1943 నం॥ ఆగస్టు 29 ఆదివారం
ఆ॥ చతు రా 11-17 ఆశ్రే రా 11-20
సూర్యం ఉ 10-54 ల 12-40 కు.
బ॥ అమావాస్య ఆగస్టు 30 సోమ వా॥
సో॥ అమా రా 1-15 మఘ రా 1-52
సూర్యం ఉ 12-36 ల 2-22 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను నం॥ శ్రావణ బ॥ త్రయోదశీ శనివారము

స్వతంత్ర ఫ్రెంచిపాలక సంఘము

ఫ్రెంచి స్వాతంత్ర్య సంఘమును అమోదించుచు మిత్రప్రభుత్వము విడుదల గావించిన ప్రకటనవలన, ఆ సంఘమునుగురించి ఇంతవరకును గల సందిగ్ధస్థితి చాలవరకు తొలగిపోవును. ఈ సంఘనాయకులగు డిగాలీ ప్రభృతులు ఫ్రాన్సువతనమునుండియుగూడ మిత్రమండలియందే నిలచి పోరాడుచుండిరి. సిరియా ఆక్రమణతో, డిగాలీసేనానికి, వెనకటి ఫ్రెంచి సామ్రాజ్యమునందొకభాగముపై ఆధిపత్యము గూడ లభించెను. ఆంగ్లో-అమెరికను సేనలు ఉత్తరాఫ్రికాయందు దిగుటతో, నచటి ఫ్రెంచిసైన్యములును, అధికారులును గూడ మిత్రరాజ్యములను చేరి, స్వతంత్ర ఫ్రెంచి యుద్యమమునకు మఱింత బలమును చేకూర్చిరి. ఉత్తరాఫ్రికాయందలి ఫ్రెంచిబలముల నాయకుడగు జిరో సేనానియు, డిగాలీయును తమ ఏకభేదములతొలగించుకొని ఏకమగుటతో, ఫ్రెంచిస్వాతంత్ర్య శక్తులకు ఏకనాయకత్వము గూడ లభించినది. అయినను, బ్రిటను అమెరికా లీసంఘమును స్వతంత్ర ఫ్రెంచిపాలకసంఘముగ నంగీకరించి, ఇతర మిత్రప్రభుత్వములకు వలెనే వీరికి గూడ అరువుకవులు చట్టము క్రింద ఆయుధములను, ఇతర సౌకర్యములను కల్పించుట కింత కాలము సంశయించుట విచిత్రముగ కనుపింపకమానదు. ఫ్రెంచినాయకులగు, జిరో సేనానికి 'పట్టము' గట్టవలెనా డిగాలీకి ఆధిపత్యము నొసగవలెనా యను విషయమున అమెరికా-బ్రిటిషు ప్రభుత్వముల కేర్పడిన విభేదములే ఈ యాలస్యమునకు కారణ మనుటకు సందియములేదు.

ఇప్పుడైనను మిత్రరాజ్యములు, ఫ్రెంచి స్వాతంత్ర్య సంఘమును, స్వతంత్ర ఫ్రెంచి ప్రభుత్వముగ పూర్తిగ నంగీకరింపలేదు. సముద్రాంతరములయందున్న ఫ్రెంచి సామ్రాజ్యదేశములలో, ఈ సంఘముయొక్క ఆధిపత్యము నంగీకరించు ప్రాంతములకు మాత్రమే, బ్రిటిషు ప్రభుత్వ మీసంఘమును, పరిపాలనాధికారిగ నంగీకరించెను. ఈ యధికారము గూడ, మిత్రరాజ్యముల యుద్ధప్రయాణావసరముల ననుసరించి పరిమితమై యుండునని బ్రిటను, అమెరికాలు వెల్లడించినవి. ఇంతమాత్రమున నీ సంఘమును ఫ్రాన్సు దేశమునకుగాని ఫ్రెంచి సామ్రాజ్యమునకుగాని 'ప్రభుత్వ వర్గము' గ తాము అంగీకరించుట లేదనియు, దాన్యవిమోచనానంతరము ఫ్రెంచి ప్రజలే తమ ప్రభుత్వము నెన్నుకొనవలసి యుండునని యును, దానినే ఫ్రెంచి ప్రభుత్వముగ నంగీకరించెదమనియు అమెరికా ప్రభుత్వము ముందుగనే స్పష్టపరచెను. వీనికిని ఫ్రెంచి స్వాతంత్ర్యసంఘము కోరినదానికిని చాల భేదము గలదనుటకు సందియము లేదు. రెండు నెలల క్రింద డిగాలీ సేనానితము కోర్కెల వెల్లడించుచు, "శత్రులచే అనాక్రమితములగు ఫ్రెంచిపాలిత ప్రాంతములన్నిటికిని ఫ్రెంచి సైనికబలము లన్నిటికిని, పరకాధికారిగను ప్రపంచమునందున్న ప్రాంతములయందును ఫ్రెంచి హక్కులన్నిటికి సంరక్షణకర్తగను తమ సంఘము నంగీకరింపవలెనని" కోరియుండిరి. అనగా తమ సంఘమును స్వతంత్రస్వతంత్ర ఫ్రెంచి ప్రభుత్వముగ నంగీకరింపవలెనని వారియుద్దేశము. బ్రిటను అమెరికా లీప్రకటనవలన డిగాలీ గారి కోర్కెలను పూర్తిగ నంగీకరించుటకు నిరాకరించినవి,

కాని, ఈ సందర్భమున, అమెరికాయును, బ్రిటనును గూడ, ఫ్రెంచి పాలితదేశములందలి ప్రజల హక్కుల పూర్తిగ విస్మరించుట ఆశ్చర్యము. అట్లాంటికు ప్రకటనయందు ఉభయ ప్రభుత్వ నాయకులును ప్రతి జాతియును తన కిష్టమగు రాజ్యాంగము నేర్పరుచుకొనుటకు స్వాతంత్ర్యము గల్గియుండు న"ని ప్రకటించియుండిరి. అమెరికా ప్రభుత్వ మిపుడు గావించిన ప్రకటనవలన, ఫ్రాన్సుదేశము సంబంధించి నంతవర కా సిద్ధాంతమునే పాటించి ధ్రువపరచె నని అంగీకరింపవచ్చును. కాని, ఉత్తరాఫ్రికా నుండు ఇంతవరకును ఫ్రెంచిపాలితములగనున్న మొరాకో, అల్జీరియా, టునీసియాలయందును ప్రజల అభీష్టములు దెలుసుకొనకయే వారికి సంఘమును పరిపాలనాధికారిగ నంగీకరించిరి. ఈ దేశములోని ప్రజలు మరియు వత్సరములుగ స్వాతంత్ర్యముకొరకు ఆందోళన మొనర్చుచున్నారు. అట్లాంటికు ప్రకటన ననుసరించి ఆ దేశములయందలి ప్రజలకుగూడ స్వయంనిర్ణయాధికారమును వర్తింపచేయ నక్కర లేదా? అట్టి దేశములపై ఫ్రెంచి స్వాతంత్ర్య సంఘమునకు పరిపాలనాధికారము నొసగుట అట్లాంటికు ప్రకటనయందలి ధర్మసూత్రములకు భంగకరముగాదా? లేక ఆ ధర్మసూత్రము లన్నియు కేవలము పరానుస్థానమునకు తప్ప మిత్రరాజ్యముల స్వానుస్థానమునకు వుద్దేశింపబడినవిగావా?

ఫ్రెంచిదాస్యవిమోచన కమిటీకి చైనా అంగీకారం

చుంకింగ్, ఆగస్టు 27:—
ఫ్రెంచి జాతీయ దాస్య విమోచన కమిటీని చైనా ప్రభుత్వం అంగీకరించెనని యీనాళ అధికారికత్వ ప్రకటింపబడెను.

వసిఫిక్ యుద్ధరంగం :

జైరోకోవద్ద శత్రుప్రతిఘటన తగ్గుచున్నది

నైరుతి పెసిఫికు, ఆగస్టు 27:—
రాయిటరు ప్రత్యేక విలేఖరి యిట్లు తెలుపుచున్నాడు.

న్యూ జార్జియాలో వాయవ్యభాగము మొదలో యుండే జపానుసేనల దుర్గమగు జైరోకో లేవుపద్ద గల కోస్తా భాగము చాలావరకు యిపుడు మిత్ర సైన్యాల ఆక్రమణలో నున్నది. జైరోకు సమీపమున శత్రు ప్రతిఘటన కూడా బలహీనమగుచున్నదని జనరలు మెకార్థరు కార్యాలయోద్యోగి చెప్పెను.

న్యూగినీలో సాలమోవా భూసంధికి 5 మైళ్ల దూరముగల టంబూ అఘాతమునకు కొద్ది ఉత్తరముగా రూసెట్ కొండప్రాంతము మీదికి జపానుసేనలు బలముగా దెబ్బ తీసెను. గాని ప్రయోజనం లేకపోయెను.

హన్సా అఘాతము మీద మిత్రబలములు కడుతీవ్రముగా దాడిగావించెను. ఉపమాలాలు ఒక పాయింటు నావము నుంచి కడపలను నష్టపరచెను.

సాలమోవా విమానాశ్రయంమీద మరి సేనలు బలముగా దెబ్బతీస్తున్నవి.

న్యూ జార్జియాలో బాంబు చేయ వచ్చిన శత్రువిమానాలలో 12 విమానాలు నష్టమయ్యెను.

కాంగ్రెసు నాయకులను విడిచిపెట్టాలి

అమెరికను ఎన్నుకొన్న వోటర్ల ఆందోళన

లండను, ఆగస్టు 26:—
ఇండియా కార్యదర్శి యగు అమెరికను లోని బర్మింగుహాం లో చేరిన స్వార్థబ్రూకు డివిజనునుండి పార్లమెంటుకు సభ్యుడుగా ఎన్నుకోబడిన ప్రతినిధియైయున్నాడు. ఈనియోజకవర్గములోవోటర్లు ఇటీవల కొలదిమాసములలో చాలా బహిరంగసభలను జరిపియుండిరి. ఇండియాస్వరాజ్యములో అమెరికాగారు అవలంబించుచుండిన వ్యవహారపద్ధతి ఏవిధంగా సమంజసమైనదో వివరించి సమర్థించవలసిన దనియు అందుకొరకై యీ నియోజకవర్గమున కొకసారి వచ్చి బహిరంగసభలో తమ చర్యను సమర్థించవలసినదనియు సవాలుచేయుచు ఒక పటిషమునుకూడా ఆయనకు నివేదించునిమిత్తమై యీ నియోజకవర్గములోని వోటర్లు తీర్మానము చేయుచున్నారు. ఇంటింటికి పోయి యీ పిటిషనుమీద సంతకములు చేయవలసినదని కోరుచున్నారు. ఏ కొలదిమందినో తప్ప చాలావరకు అందరూ సంతకములు చేయుచున్నారు.

సెప్టెంబరు 6 వ తేదీని జరిగెడి ప్రేమదయూనియను కాంగ్రెసు వార్షిక సమావేశములో ఇండియా వ్యవహారములను గూర్చి తీర్మానములు ప్రతిపాదింపబడును. రహదారి పనివాండ్లసంఘమున్నూ, పొగాకు పరిశ్రమ కార్మికసంఘమున్నూ ఆ తీర్మానములను ప్రతిపాదింపబడును.

భారతదేశసమస్యను పరిష్కరించవలెనని పట్టుదల

రహదారి కార్మికసంఘమువారు ప్రతిపాదింపనున్న తీర్మానము యీ క్రిందిరీతిగా నున్నది.

"భారతీయులు వారి భవిష్యత్తును వారే నిర్ణయించుకోవలెననే సిద్ధాంతము బ్రిటిష్ ప్రేమ యూనియనుయొక్కయు కార్మికులోకపు సంఘమువారియొక్కయు, నిశ్చితాభిప్రాయమై యున్నది. ఈ సిద్ధాంతమును బ్రిటిషు గవర్నమెంటున్ను పార్లమెంటున్ను అమోదించుట సంతృప్తికరముగా నున్నది భారతీయుల స్వపరిపాలనాశయములు యీడేరవలయు ననియు, భారతీయులు అభివృద్ధికి రావలెననియు యీసభవారు కోరుచున్నారు. నాజీలు, ఫాసిస్టులు ఓడింపబడుటకు భారతీయులు సంపూర్ణమైన సహకారముకావాలి. కనుక, భారత దేశములోని వివిధపక్ష నాయకులతో స్నేహపూర్వకంగా నిష్కల్మషంగా సంప్రతింపుచు చర్చలను తిరిగి సాగించుటకు పూనుకోవలెను. ఆ విధంగా పరిష్కారం కావలసియున్న యావత్తు వ్యవహార సమస్యలను త్వరగా తృప్తికరంగా పరిష్కరించవలెను".

పొగాకువ్యాపార కార్మికసంఘమువారు తమ తీర్మానమును ఈక్రిందిరీతిగా ప్రతిపాదించెదరు:—

"ఫాసిజమునకు నిశ్చయంగా ప్రతికూలమైనవారిని కొందరిని సమకూర్చి జాతీయ ప్రభుత్వవర్గము నేర్పాటుచేయవలెను. అట్టిది ఏర్పాటుచేయు నిమిత్తమై భారతీయులలో విభిన్నపక్షనాయకులతో తిరిగి సంప్రతింపులను సమాలోచనలను సాగించవలెను. ఫాసిజమునకు ప్రతికూలముగా జరుగుచున్న యీ సంగ్రామములో భారతీయుల సంపూర్ణ సహకారము లభించు నిమిత్తమై అట్టి సంప్రతింపులు తిరిగి ప్రారంభింపబడవలెను.

అదిన్నిగాక, ప్రేమదయూనియను నాయకులును, రాజకీయనాయకులును, ఫాసిస్టు ప్రతికూలురు అయిన వారి నందరిని చెరసాలలనుండి విడుదలచేయవలెను.

ఈ విధంగా ప్రతిపాదింపబడ నున్న తీర్మానములను గనుల కార్మికసంఘమువారున్నూ, ఇంజనీర్ల సంఘమువారున్నూ, రైలు పనివాండ్లసంఘమున్ను బలపరచెదరు. అవి చాలా పలుకుబడిగల కార్మికసంఘములు.

ఈ క్లిష్ట విషమావస్థలో ప్రేమదయూనియను కాంగ్రెసువారి రాయబారవర్గ మొకటి 1918 సం॥ లో పంపబడినట్లుగానే ఇండియాకు పంపుటకు ప్రయత్నాలు జరుగుచున్నవని తెలియుచున్నది.

ఖాట్మండు వ్రధానకార్యాలయానికి బాంబు దెబ్బ

స్టాక్‌హోము, ఆగస్టు 27:—
స్టాక్‌హోములోని రాయిటరు ప్రత్యేక విలేఖరి యిట్లు తెలుపుచున్నాడు:—

సోమవారం రాత్రి ఆర్. ఏ. యఫ్. విమానాలు జకార్తాలో కీలకధాన్యశాలి అరబుకు పిట్టలుయొక్క ప్రధాన కార్యాలయంపై బాంబుదెబ్బ తీసినవని తెలుస్తున్నది. కీలకధాన్యశాలి చుట్టుగల ప్రదేశం అంతయు నాశనమైయుండెనని స్టాక్‌హోముకు వచ్చిన ఒక ప్రయాణీకుడు చెప్పెను. కొందరు యస్. యస్. వైనికులు మరణించినట్లు తెలియవచ్చెను.

స్పెయినుకు బ్రిటను వాగ్దానాలు చేసెనా?

స్పెయిను ప్రభుత్వాధికారుల కథనం

లండను, ఆగస్టు 27:—
స్పెయిను నియంతయగు ఫ్రాంకోగారిని ఇటీవల, అచ్చటి బ్రిటిషు రాయబారియగు హోరుగారు కలసికొన్నప్పుడు, ఇరుదేశముల దృష్టిపథములను వీలైనంతవరకు సమన్వయపరచి, ఇరుదేశముల సంబంధమును బలపరచుటకు గాను యత్నము నిలుపకుండ కొనసాగించుటకు వారిరువురును సమ్మతించిరని స్పెయిను ప్రభుత్వాధికారులు తెలియజేసిరి. స్పెయిను స్వాతంత్ర్యమును కనుక స్పెయినుసామ్రాజ్యమునకును ఏవిధముగానైనను భంగము కలిగించదనియు, స్పెయిన ప్రభుత్వకార్యాచరణస్వాతంత్ర్యమును నిరోధించు నైఖరిని బ్రిటను అవలంబించదనియు హోరుగారు వాగ్దానము చేసినట్లు కూడ స్పెయిను ప్రభుత్వాధికారుల ద్వారా నే తెలియవచ్చుచున్నది.

హోరుగారు లండనుకు తిరిగిరాకముందు ఫ్రాంకోతోజరిపిన ఈ సమావేశంలో, స్పెయిను ప్రభుత్వం తన తాటస్థ్య ధర్మమునకు విరుద్ధంగా అక్షసదేశములపట్ల పక్షపాతం వహించిన సందర్భములను గురించి కొన్నిమాటలంగా చర్చించిరని లండనులో బ్రిటిషు ప్రముఖులు పేర్కొనుచున్నారు. టాంజియరులోను స్పెయినుకుచెందిన మొరాకో భాగంలోను స్పెయిను దేశంలోను గూడ ఇట్టి విచక్షణ జరిగినదని హోరుగారు ఫ్రాంకోగారికి విశదీకరించిరి. ఇట్టి సందర్భములను కొన్నిటిని ఇదివరకు స్పెయిను ప్రభుత్వముయొక్క దృష్టిపథమునకు తేగా సంతృప్తికరమగు చర్యలైకొనినను, మరి మరల ఇట్టి సందర్భములు పొడచూపుచునే యున్నవని హోరుగారు వక్కాణించి, యుద్ధచేయు ఇరువక్షములమధ్య సమానత్వ పాటించుచేటి తాటస్థ్యలక్షణము కనుక ఇట్టి పక్షపాత ప్రవర్తన పనికిరాదని గట్టిగా ఎత్తిచెప్పిరి.

బ్రిటిషుప్రభుత్వంవారి ఆక్షేపణలను హోరుగారు ఫ్రాంకోకు అందజేసిరని లండనులో వార్తలు పుట్టినవి. బ్రిటను స్పెయినుకు కొన్నివాగ్దానములు చేసినట్లు స్పెయినునుండి వార్తలు వచ్చుచున్నవి.

జర్మనీరష్యాలకు ప్రత్యేక సంధి జరగదు

రష్యా యుద్ధభారాన్ని మనం పంచుకోవాలి

బ్రిటిషు ప్రచారమంత్రి ప్రకటన

న్యూయార్కు, ఆగస్టు 27:—
బ్రిటిషు ప్రచారశాఖామాత్యులను బ్రెటిషు బ్రాడ్‌కాస్టింగు గారు ఈ క్రింది ముఖ్యమగు విషయములను బయటపెట్టిరి. "రష్యా బ్రిటను అమెరికా సంయుక్త రాష్ట్రములు ఈ మూడు రాజ్యముల ప్రతినిధుల సమావేశమును ఏర్పాటుచేయుట సాధ్యమనీ వారు నమ్మకములేదు. క్విబెకు సమావేశమునకు రష్యా ప్రధాని స్టాలిను రాకపోయినంతమాత్రమునను, అమెరికా సంయుక్త రాష్ట్రములలో అదివరకున్న ప్రఖ్యాతిగల యోధులను తొలగించి, క్రొత్తరాయబారిని నియమించినంత మాత్రమునను, రష్యాతో మిత్రమండలి సంబంధములు చెడినవికావని రష్యా జర్మనీతో ప్రత్యేకముగా సంధిచేసికొనునని కాని అర్థములు తీయరాదు.

రష్యాకు సహాయము

రష్యనులు మహత్తర విజయములు చూరగొనుచున్నప్పటికిని రష్యాలో కావలసినంత జర్మనుసైన్యము ఉన్నది. ఆ సైన్యమును కపటోపాయ ఘనీభణులను సమరతంత్రనిపుణులను అను సేనానులు నడుపుచున్నారు. ఈ సంవత్సరంలో రష్యాపై జర్మనీ అతి భీకరముగా విజృంభించగలదని నాకు తోచుచున్నది. రష్యా ఇదివరకే అపరిమితముగ త్యాగముచేసినది. యుద్ధభారమును మనము కొంతవంచుకొని రష్యాకు సహాయపడవలెను."

ఇటలీ యుద్ధవిరమణాతురత

ఇటలీ ప్రభుత్వాధిపతి యగు బడాగ్లియోగారు తమ దేశమును యుద్ధము నుండి తప్పించుటకు చాలా ఆదుర్దాతోనున్నారు. ఎందుకనగా యుద్ధ మెక్కువగా సాగిన కొలది ఇటలీ ఎక్కువ నష్టమునకు గురి కావలసి వచ్చును."

చర్చిలు రూజ్‌వెల్టు సాలినుల సమావేశం

లండన్, ఆగస్టు 28:—
చర్చిలు రూజ్‌వెల్టు స్టాలినుగార్లు సంప్రదింపులు జరిపవలసియు లేక ఈ మూడు రాజ్యాల ప్రతినిధులు సంభాషణలు జరిపదరను ప్రాముఖ్యమును ప్రకటన ఈ నగరంలో గావింపబడవచ్చునని డెయిలీమెయిలు ప్రత్యేక న్యూయార్కు విలేఖరి ఆపత్రికకు వ్రాసెను.

తూర్పురాష్ట్రముల ఆహారవ్యవహార మండలి

రాష్ట్రప్రభుత్వాలకు సర్ జే. పి. పత్సవాగారి సలహాలు

కలకత్తా, ఆగస్టు 27:—
ఇండియాలోని తూర్పుప్రాంత రాష్ట్రములకు సంబంధించిన ఆహారవ్యవహార మండలి నేడు దయ కలకత్తాలో వైస్రాయి కార్యవర్గ ఆహారశాఖాసభ్యులను సర్ జె. పి. పత్సవగారి అధ్యక్షతను సమావేశమైనది. తూర్పు రాష్ట్రాల ఆహార విషయిక కమీషనరగ న్యాయమూర్తి హెచ్. బి. యల్. బ్రాండ్ గారును ఇండియా గవర్నమెంటువారి ఆహారశాఖా డైరెక్టరు జనరలను బి. ఆర్. సేనగారును, బెంగాలు ప్రభుత్వ ఆహారశాఖా మంత్రి హెచ్. యస్. సుహ్రావర్దిగారును, అస్సాము ప్రభుత్వ వ్యవసాయశాఖామంత్రి యస్. కే. దత్తాగారును, బీహారుగవర్నరుయొక్క సలహాదారు ఇ. సి. ఆస్బోర్నుగారును ఒరిస్సాప్రభుత్వకార్యదర్శియగు సి. యస్ బాగారును మరికొందరును హాజరైరి.

సభను ఉపక్రమించుచు సర్ జే. పి. పత్సవగారిట్లు చెప్పిరి:—

పంటలను పైరులను ఆయారాష్ట్రావసరమునబట్టిగాక, యీ తూర్పుమండలిలో చేరిన అన్నిరాష్ట్రాలయొక్క సమష్టి అవసరమును బట్టి నిర్ణయించి ఒక ప్లానుప్రకారముగా వృద్ధిచేయవలెను. రవాణాల సౌకర్యమును కూడా ఆదే విధముగా కంట్రోలుచేయవలెను. ఆహారవస్తువుల రేషనింగు అమలుజరుపవలెను. యుద్ధపరిస్థితులలో ఏరాష్ట్రమును కారాష్ట్రము స్వయం సంపూర్ణముగా స్వయం సమృద్ధిగా పంటలను పండించి నిల్వచేసికొనుటకు వీలులేదు. ఇరుగుపొరుగు రాష్ట్రాలకు కొన్నింటికి కావలసిన పరకులను సప్లయి చేయకుండా నిల్వచేయుటకు వీలులేదు. ఎక్కువ వస్తువులను ఆహారధాన్యాలను ప్రక్కనుండేరాష్ట్రాలకు నిరంతరంగా రవాణా చేయుచుండవలెను. లేనిచో ఇండియా గవర్నమెంటువారే స్వతంత్ర అధికారము వహించి రాష్ట్రీయ వ్యవహారములలో జోక్యము కలుగజేసికొనవలసి వచ్చును.

ఈతూర్పురాష్ట్రమండలిలో చేరినరాష్ట్రములలో ధాన్యముల ధరలు ఒక్కటే ప్రమాణములో ఉండవలెను.

ఈవిషయమును నేడు మనము చర్చించవలయున్నది. ఇంతకు పూర్వము కోతకోయగా మిగిలియుండిన పంట ధాన్యమునకు ఒక కనీస ధరలు నిర్ణయించవలెను. అన్ని రాష్ట్రాలవారు కలిసి నిర్ణయించాలి. రాబోయే కొత్త పంట విషయంలో కూడా ఇప్పుడే మనము నిర్ణయములు చేయవలెను.

రేషనింగు పూర్తిగా చెయ్యాలి

బస్తీలన్నింటిలో రేషనింగు పూర్తిగా అమలులోనికి రావాలి. రేషనింగువల్ల ప్రజల బాధలు చాలా తొలగిపోగలవు. రోజు 1 కి మనిషి 1 కి 1 పౌను ధాన్యం చొప్పున సప్లయి చేస్తే కలకత్తాకు పంపిన్నరానికి రెండులక్షల టన్నుల ధాన్యం చాలును. కలకత్తాలోని 30 లక్షల జనానికి ఆ ధాన్యం సరిపోవును. రాబోయే 3 మాసాలలోను బయటనుంచి తెప్పించే మరొక్క ధాన్యం సప్లయి ఇంతకంటె ఎక్కువయుండదు. కలకత్తాలో రేషనింగు చక్కగా పనిచేస్తే అందువల్ల ప్రజలలో ఏర్పడే చిత్త సంస్కరణము చాలా దివ్యంగా ఉండును. పెద్దనగరాలలోనే కాదు రాష్ట్రమంతటను రేషనింగు జరగాలి.

బెంగాలురాష్ట్రంలో 83 లక్షల టన్నుల వరిపంట పండుచున్నది. ఇతర రాష్ట్రాలనుండి బెంగాలుకు 8½ లక్షల టన్నుల బియ్యం సప్లయి చేయబడుటకు ప్లానులు తయారుచేయబడెను. బెంగాలురాష్ట్రంలో పండేపంటలో 20 శాతంమాత్రమే బయటి రాష్ట్రాలనుండి తెప్పింపబడును. కనుక, బెంగాలులో పండిన పంటయే బెంగాల ప్రజలకు ముఖ్యాధారము. కనుక బెంగాలులోని పంటను గవర్నమెంటువారు వశపరచుకోవాలి. ఆ పంటధాన్యాన్ని ప్రజలకు పంచిపెట్టి అమ్మవలెను. ఇతర రాష్ట్రాల నుండి రవాణాచేయుటకు సాధ్యమైనప్పుడు పంటనుకూడా వశపరచుకోవాలి.

ఈ విధంగా పండినపంటను వశపరచుకొని ప్రజలకు సర్వంగా విభజించేనిమిత్తం సర్కారు సిబ్బందిని సక్రమంగా ఏర్పాటు చేయవలెను. ఆలస్యంలేకుండా అందుకు కావలసిన ఉద్యోగులను నియమించవలెను.

పరకులను రవాణాచేయుటలో రహదారులకు ప్రాధాన్యం వివేచించుకోవాలి. మనకు సప్లయిచేయబడే వాగనులు పరిగా ఉపయోగించుకొనబడుటలేదని వైస్రాయ్ అధికారులు చెప్పుచున్నారు. ప్రతి రాష్ట్రమును సివిలు సప్లయి డిపార్టుమెంటుకు సంబంధించిన రవాణా అధికారొక రుండవలెను.

బల్గేరియా రాజును చంపుటకు ప్రయత్నం

హిట్లరును చూచి తిరిగి వచ్చుచుండగతుపాకిరాల్పులు

న్యూయార్కు, ఆగస్టు 28:—
మంగళవారము బల్గేరియారాజు బోరిసుగారు హిట్లరునుకలుసుకొని సోఫియాకు తిరిగివచ్చి తన మోటారుబండిలో ఎక్కుచుండగ ఎవరో ఒకరు అతనిపై తుపాకి గురిపెట్టి మూడుసుంద్లు ప్రేల్చెననియు, అతని పాట్టకు కుండుదెబ్బ తగిలెననియు అతనిస్థితి ఆందోళన కలుగజేయుచున్నదని న్యూయార్కుటైమ్సు పత్రిక బర్లిన్ విలేఖరి ఆ పత్రికకు ఒకవార్తపంపెను. బాల్కను రాజ్యాలకుండి తన కీవిషయమై రూఢి వర్తమానము లందినట్లు ఈ విలేఖరి తెలుపుచున్నాడు. ఒకపోలీసు ఉద్యోగి తుపాకి ప్రేల్చెనని కూడ ఇతడు సూచించెను.

మా ఫ్రెంచి ఆర్టు ఫోటోలు చూచినగాని మీరు ఆధునిక పురుషులు కాలేరు
వెల 100 రూ. 20/-లు.
20 రూ. 5/-లు.
పోస్టేజి, ప్యాకింగులకు రు 0-8-0 లప్లాంపులు పంపిన శాంపిలు పంపబడును.
F-3(2-85)
FEDERAL INDIA CO,
(Photo Dept.) No. 233, Lahore.

నెరసిన వెంట్రుకలు
పోగొట్టుకొనుడు
"విలైట్ హైరాయిలు" (రిజిష్టర్డు)

వెంట్రుకలు యెంతనెరసినా సరే, అమాంతంగా నల్లగా నిగనిగలాడునట్లు చేయును. ఇది 10 నంబరములకు పైగా డాక్టర్లచే బాడబడి సిఫారుచేయబడినది. తెరవగుచేయడం మాని పెయ్యండి. నేటినుంచే విలైట్ వాడడం ప్రారంభించండి. పెద్ద సీసా రు 3-4/-లు, చిన్నసీసా రు 2/- మూడుసీసాలు పంపితే పోస్టేజి ఉచితం.
ఏజంట్లు:—అప్పా అండ్ కో,
286, మైనాబజారురోడ్డు, మద్రాసు.
స్టాకిస్టులు:—సి. జే. సేత్, 2, బందర్ వీధి, మద్రాసు, న్యూ స్ట్రీట్, తిరుపతి.

క్రొత్త జీవితము
అతిమూత్రవ్యాధుల నుండి విముక్తి

అతిమూత్రవ్యాధిని పోగొట్టు యీక్రొత్త విధానమువల్ల సంవత్సరములతరబడిగా అనుభవించిన బాధను మర్చిపోదురు. డయాబెటిక్, 20 వత్సరాబ్దపుగొప్ప పరిశోధన. అది నుప్రసిద్ధవైద్యులచేసిఫార్సుచేయబడినది. తారతమ్యరీతిను (Specific Gravity) సమపరచి, ఇంజక్షనులు, పథ్యము, ఉపవాసము మొదలైనవి అవసరములేకుండ చక్కెరను తగ్గించును.

అన్నిచోట్లను ఉంచి కొనుటకుబద్ధ దొరకును.



జోకల్ డిస్ట్రిబ్యూటర్లు: అప్పా అండ్ కో, యెస్‌ప్లనేడ్, మద్రాసు.
అనేక విషయములుగల ఉచిత క్యాటలాగునకు డయాబెటిసుకు, పోస్టుబాక్సు నం. 55, డిల్లీకి వ్రాసుకొనుడు.

గొప్ప తరగతి గడియారాలు
తక్కువ ధరలకు;

గడియారాల దినపతి పూర్తిగా నిలచిపోయినా—నేనును చవకధరలకే అమ్ముచున్నాము. బట్టితనైన కాలం చూపును. 5 సం॥ లు గ్యారంటి క్రోమియం కేసు రిస్టువాచి రూ. 16-8-0 గోల్డ్ కేసు రూ. 18-8-0. కేసీసైజు రూ. 20/-లోల్డు రూ. 25/- కెల్టాంగ్యులర్ రూ. 30/- క్రేష్ట సైజుది. 4 జాయింట్లు గలది రూ. 35/- లోల్డు గోల్డు, 10 సం॥ గ్యారంటీ రూ. 38/- పోస్టేజి అ. 10/- ఏకరంటికి ఆర్డరుయిస్తేనా పోస్టేజి ఉచితము.
H. DAVID & Co., (A. P.)
Post Box No. 11424, Calcutta.

టి. సి. యస్. గోల్డ్ మెటల్ సినిలోలకులు

జత 1½ రు. 3/- 12 జతలవరకు వి. పి. చార్జి 10 అ. టి. సి. సాకలింగప్ప అండ్ కంపెనీ, 280, వాల్‌టాక్సురోడ్డు, పార్కుటౌన్, మద్రాసు.
ఏజంట్లు:—శ్రీ కె. యస్. తిమ్మప్పశెట్టిగారు, గోపువారి బిల్డింగ్సు, విజయవాడ.

శిశువుల చర్మాన్ని చల్లగాను, పగలకుండాను వుంచుతుంది.

బిడ్డలకు కూటికూర టాల్కంపౌడరు Cuticura Talcum Powder వాడండి—కోమలమైన చర్మానికి అదే మంచిది.

కూటికూర టాల్కంపౌడరు

CUTICURA TALCUM POWDER

కలరు కుంకము

సరస్వతి:—లక్ష్మమ్మగారూ! ఎప్పుడు లేని ఇళ నేడు మీమొహంలో కనిపిస్తున్నదే! ఏమిటక్కా అది.

లక్ష్మమ్మ:—ఔనక్కా! ఏమంటారా! మొన్న మా యింటాయన చెన్నపట్నం వెళ్లారుగదా! అప్పుడు టి. సురుస్వామిశెట్టిగారికొట్లో కలర్‌కుంకుమ కొనితెచ్చారు. అది పెట్టుకొన్నాను. అందుచేత ఇళ!

సరస్వతి:—ఆ అడ్రసు నాకుకూడ చెప్పుమా తెప్పించుకుంటాను.

లక్ష్మమ్మ:—టి. గురుస్వామిశెట్టిగారు

144, ఆదియప్పనాయకన్ వీధి, జి. టి. మద్రాసు.

లైఫ్రన్ అనగా నేమో తెలియునా? గొప్ప మూలికా బలవర్ధక కౌషధము (Tonic). సమస్త జనులును వాడవచ్చును. జబ్బుపడి యెండుకుపోయినవారికి యిది అమృతము వంటిది. ఆయుర్దాయమును పొడిగించును.

వెల రు. 2—0—0.

శివ్రన్ అండ్ కో., తణుకు.

మిక్కిలి లాభకరమైనది

బకింగ్‌హాం & కర్నాటిక్ కంపెనీ, లిమిటెడ్

వారిచే తయారుచేయబడిన

బి. **4992** చలవచేయని లాంగ్‌క్లాత్ (గుడ్డను) కొనుడు

చాల చౌక, ఎక్కువకాలము ఉండును. పర్టింగులకు ఇంటిలో, అనేక యితర ప్రయోజనములకు పనికివచ్చును

ఇతరవూళ్లలో చిల్లరధర గజముకు **10** అణాలు కంటే హెచ్చులేదు

దక్షిణ ఇండియాలో చిల్లరదుకాణము లన్నిటియందు దొరకును.

మీరు కొనేముందు గుడ్డపై ఈగుర్తు చూచుకొనండి.

ఆనంద బ్రదర్సు

మాన్యుఫాక్చరర్ల ఏజంట్లు, డిస్ట్రిబ్యూటర్లు:

334, తంబుచెట్టి వీధి,

జి. టి. మద్రాసు.

మా బొంబాయి ఆఫీసును, ఈ క్రింది ప్రదేశమున స్థాపించితిమని తెల్పుటకు సంతసించుచున్నాము.

లాల్‌గిర్ ఛేంబర్సు,

టాప్‌ఫ్లోర్ - టామరిండ్ లేన్,

ఫోర్టు - బొంబాయి.

టెలి { ఫోన్: 25668
గ్రాం: 'ANANDBROS' Bombay.

బెంగుళూరు ఆఫీసు: మైసూర్ బ్యాంక్ భవనములు, అవెన్యూరోడ్డు, బెంగుళూరు సిటీ.

డిపోలు: బెజవాడ & బోలాపూర్

ఉచితము! ఉచితము!

ప్రశస్తమైన లివర్ రిస్టువాచీలు స్విట్జర్లాండులో తయారైనవి.

10 సంవత్సరములు గ్యారంటీ.

రు. **1000** లు పందెము అద్భుత పరిశోధన

మ్యాజిక్ ఉంగరం

ఈ ఉంగరం మ్యాజిక్, మెస్మరిజం వల్ల తయారుచేయబడినది. దీనిని ధరించినవారు ఎటువంటి అసాధ్యకార్యము నైన సులభముగా సాధించగలరు. అది యెటువంటి గండం నుండైనా తప్పిస్తుంది. దుష్టగ్రహాల బారినుండి తప్పిస్తుంది. విరోధుల్ని సైతం మిత్రులుగా చేస్తుంది. ప్రేమ, వ్యాజ్యం, ఉద్యోగాలలో జయం. పుష్కలంగా ధనాన్ని ఆర్జిస్తారు. పేయేల యిది కేవలం అంగరక్ష.

జెల్లరు, 1-15-0. ప్యాకింగు, పోస్టేజీలకు రు. 0-13-0 లు అధికం.

రు. 5-0-0 లకు. 3 రు. 18-0-0 లకు. 12

ఈ ఉంగరాన్ని అందరు కొనేటందుకుగాను మా యేజంట్లకు ఒక నిజమైన చేతిగడియారాన్ని ఉచితంగా యివ్వ నిశ్చయించుకుంటిమి. ఈ గడియారం అందంగా వుండును. 10 సం॥లు గ్యారంటీ యివ్వబడును.

[illegible] రు. 0-13-0. [illegible]

[illegible] ప్రత్యేకించి [illegible] గ్యారంటీ [illegible] బాగుచేయించెదము. E (2-[illegible])

EASTERN ARTS ACADEMY,
A. NO. 233, LAHORE.

సంస్కృతంపై దాడి

హెడ్‌మాస్టర్లకు గుంటూరుబోర్డు ఆఫీసరు తాఖీదు

(మా విలేఖరులవద్దనుండి)

చీరాల, ఆగస్టు 25:—

క్రమక్రమముగా గుంటూరు జిల్లాబోర్డు హైస్కూళ్లలో సంస్కృత తరగతులు ఎత్తివేయవలెనని జిల్లాలోని హెడ్‌మాస్టరు లందరికి గుంటూరుజిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసరుగారు ఈ క్రింది విధంగ ఒక వుత్తరు వును పంపిరి:—

"గత సంవత్సరముల లెక్కలు చూచినచో సంస్కృతభాష అభ్యసించు విద్యార్థులు కొద్దిమంది యనియు, ఆ కొద్దిమంది విద్యార్థులకుగాను జిల్లాబోర్డు ద్రవ్యము ఖర్చు చేయబడుచున్నట్టు కన్పించుచున్నది. అందువల్ల బాపట్ల, దుగ్గిరాల హైస్కూళ్లలో తప్ప తదితర అన్ని హైస్కూళ్లలో రాబోవు ఆరు సంవత్సరములలోపల సంస్కృత తరగతులం క్రమేణ తీసివేయుటకు నిశ్చయము చేయబడినది. ఈ 1943-44 సంవత్సరమునుండి I వ ఫారంనుండి సంస్కృతం తీసివేయబడును. అందువల్ల యిదివరకే సంస్కృతం ప్రారంభించిన విద్యార్థులకు యిబ్బంది ఉండదు. గాన ఈ సంవత్సరమునుండి I వ ఫారంనుండి ఎవరు సంస్కృతభాషను అభ్యసింపకుండునట్లు ప్రతిహెడ్‌మాస్టరు చూడవలెను. II వ ఫారంలో యిప్పుడు చదువుచున్న విద్యార్థులకు వారి ఒక వేళ ముందుసంవత్సరము పై తరగతులకి ప్రమోషను పొందలేనియెడల వారికి 1944-45 సం॥లో II వ ఫారంలో సంస్కృతం చదువుటకు అవకాశం ఉండదని తెలుపవలె"నని స్పెషలు ఆఫీసరుగారు తమ తాఖీదులో సూచించిరి.

లోగడ బోర్డు హైస్కూళ్లలో సంస్కృత పండితులు తీసివేయబడుచున్నారని స్పెషల్ ఆఫీసరుగారు ఉత్తరువులు చేసినప్పుడు, ప్రజలు, ఉపాధ్యాయులు, పత్రికలు ఆక్షేపణచేసెను. ప్రభుత్వమువారికి విజ్ఞప్తులు చేయబడెను. అందుమీదట ప్రభుత్వమువారు, యిదివరకే ప్రారంభించిన విద్యార్థులకు సంస్కృతభాష బోధనకు యిబ్బందిలేకుండల స్పెషల్ ఆఫీసరుగారి ఏర్పాటులకు తమ ఆక్షేపణ లేదనిరి. కాని లోగా జరిగిన సాధారణ సమావేశములో డివిజనల్ ఇన్‌స్పెక్టరు, గుంటూరుమండల విద్యాధికారి సూచించిన పద్ధతులను ముందుగా ప్రయత్నించిచూడమని ప్రభుత్వమువారు స్పెషల్ ఆఫీసరుగారిని కోరిరి. అవి యేమనగా, గుంటూరు జిల్లాలో కొల్లిపర, గుడిజాల, పెదపందిపాడు హైస్కూళ్లలో సంస్కృతపండితులను తీసివేసి సంస్కృతంచెప్పగల తెలుగుపండితులను నియమించుట ఇతర హైస్కూళ్లలో సంస్కృత పండితులను ఉంచుట స్పెషల్ ఆఫీసరుగారు యిచ్చిన పై ఉత్తరువు గవర్నమెంటువారు యిచ్చిన సలహాకు వ్యతిరేకమని పలువురు భావించుచున్నారు.

వేండ్ర రైల్వేస్టేషను తగులబెట్టినకేసు

ఏలూరు, ఆగస్టు 26:—

గత ఆగస్టు (1942) 16 వ తేదీరాత్రి వేండ్ర రైల్వేస్టేషను రికార్డులు, టెలిఫోను యంత్రములు తగులబెట్టిరనియు, స్టేషను సమీపంలో బ్రిడ్జికి నష్టముకలుగచేసి పట్టాలు కొన్నితీసివేసిరనియూ, ఇం. పి. కోడ్ 147 సెక్షను డిఫెన్సుఆక్టు 3 వ (4) సెక్షన్ క్రింద నేరముమోపబడిన, శ్రీయుతులు 1. మురుడి వెంకట్రాము, 2. దెందుకూరి సుబ్బరాజు, 3. సాగి వెంకట్రాజు, 4. సాగి సత్యనారాయణరాజు, 5. సాగి విస్సరాజు, 6. చేసిన బంగారురాజుగార్ల కేసు నిన్నటినుండి ప. గో. జిల్లాజడ్జీగారిచే విచారింపబడుచున్నది.

నిన్నటిరోజున, గ్యాంగుకూలీలు బలమైన ప్రకాశం. బలమైన ఏసుదాసు, గ్యాంగుమేస్త్రీ తెనిదానియేలు సాక్షులుగవిచారింపబడిరి. వారు స్టేషనురికార్డులు తగులబెట్టుటకు వచ్చినవారిలో, నిందితులు గలరని చెప్పివారిలో 3,5,6 నిందితులను గుర్తించిరి. విచారణ యింకనూ కొనసాగుచున్నది.

వెనుకొండలో కాలమానపరిస్థితులు

వెనుకొండ, ఆగస్టు 25:—

సుమారు వారముదినములుగా ఎండ చాల తీక్షణముగా కాయుచున్నది. కాని ఆకాశము నిర్మలముగనున్నది. వర్షమువచ్చు సూచన లేమియు లేవు. కుక్కిపంటలు, సందు అశ పూర్తిగా పోయినది. కార్తీకపు పంటమాట చెప్పనక్కరలేదు.

ఈ యేడాది వెనుకపు పూర్తిగా ఎండిపోయినది. త్రాగునీటికి చాల కష్టముగా వున్నది. బావులనీరే త్రాగుటకు ప్రారంభించిరి.

ఇండియన్ ఫైట్ బర్డ్సు సంఘము

మదరాసు, ఆగస్టు 28:—

[illegible] (29-8-43) [illegible] ఫొరమ్ [illegible] గారిచే [illegible] గారి [illegible] ఉపన్యాసము.

హైద్రాబాదు రాజకీయ ఖైదీల విడుదల

పండిత నరేంద్రజీగారి అరెస్టు

(మా విలేఖరులవద్దనుండి)

హైదరాబాదు, ఆగస్టు 25:—

త్రియుతులు హరిశ్చంద్ర హెడా, వి. వి. జోషి, ఆర్. కె. పులకర్ణి, వి. గణేశ్ దేశపాండ్యా, హీరాలాల్, కోటాచ రాఘవేంద్రరావుగార్లు నిన్న సాయంత్రం హైదరాబాదు సెంట్రలుజైలునుండి ఎట్టివరతులు లేకుండ విడుదలచేయబడిరి. వీరందరు రాజకీయఖైదీలు. 1942 ఆగస్టునుండి జైలులో నున్నారు. హైదరాబాదు జైళ్లలో యిట్టి రాజకీయఖైదీలు యింకనుగురు ఉన్నారు.

పండిత నరేంద్రజీగారి అరెస్టు

నిజాంరాజ్య ఆర్యప్రతినిధి సభయొక్క కార్యదర్శిగానైన పండిత నరేంద్రగారిని హైదరాబాదు పోలీసులు మొన్న సాయంత్రము సభాకార్యాలయమునద్ద హైదరాబాదు డిఫెన్సు రూల్సులోని 37-వ సెక్షన్ క్రింద గుల్బర్గాలో వారిచ్చిన యొక యుపన్యాసమునకై అరెస్టుచేసియుండిరి. నరేంద్రగారిని కోర్టులో హాజరుపెట్టగా కోర్టువారు జామీనుమీద విడుదలచేసిరి.

కేసు విచారణ గుల్బర్గా సుబేదారుదగ్గర జరుగును.

స్టాండర్డు క్లాతు దుకాణములు

నగరములోను, జిల్లాలలోని తాలూకా పట్టణములలోను నిజాం ప్రభుత్వమువారు స్టాండర్డు క్లాతు దుకాణముల తెరచిరి.

కలరా

నగరములో కలరాకలదు. అక్కడక్కడ కొందరు కలరా వ్యాధిచే బాధపడుచున్నారు.

కృష్ణాష్టమి ఉత్సవము

అవుజాల్ గంజి చమన్ దగ్గర ఉన్న బాలసరస్వతీ ఆంధ్రభాషా నిలయములో శ్రీ కృష్ణాష్టమి శ్రీ కొనూరి సుగుణభూషణరావుగారి అధ్యక్షతక్రింద జయప్రదముగా జరిగినది. శ్రీ పన్నిధానం సూర్యనారాయణశాస్త్రిగారు, సటరాజశర్మగారు లక్ష్మీకాంత కవిగారు, వంగీపురం నరసింహాచార్యులుగారు గీతారహస్యమును గురించి కృష్ణపరమార్థమును గురించి మాట్లాడిరి. శ్రీ మార్గుల ఇందిరాదేవిగారు సభా ప్రారంభమున వీణాగాన మొనర్చిరి.

వేమన ఆంధ్రభాషా నిలయమున కూడ శ్రీ కృష్ణజన్మదినోత్సవము జరిగినది. బ్రహ్మశ్రీ సాధు శ్రీనివాసశాస్త్రిగారు శ్రీ కృష్ణపరమాత్మ గీతా సందేశమును గూర్చి యుపన్యసించిరి.

మల్లిపూడి దొంగనోట్ల కేసు

మరొక రు $4\frac{1}{2}$ లక్షల నోట్లు దొరికినవి

ఏలూరు, ఆగస్టు 26:—

గత నెల 15 తేదీ పెనుగొండ పోలీసుస్టేషనుకు సంబంధించిన పోలీసు హెడ్ కానిస్టేబిలాకడు ఒక చోరీ కేసు దర్యాప్తు సందర్భమున తణుకుతాలూకా మల్లిపూడిలో నడిమెట్ల సాంబయ్య అను నతని యిల్లు సోదాచేయగా, అందు భూస్థాపితమైన సుమారు తయారుచేయబడిన రు 5 లక్షల దొంగనోట్లు (రు 100, రు 10, రు 1) కొన్ని సంచులు, నోట్లస్టాంపులు వగైరాలు దొరకిన సంగతి యిదివరలో ప్రకటింపబడియున్నది. ఈ సందర్భమునే పోలీసువారు దర్యాప్తు చేయుచుండగా ఈనెల 6 వ తేదీని మల్లిపూడివద్దనే గ్రామస్థుడి కాలువలో 2 ట్రంకు పెట్టెలు దొరికినవి. అందు మరొక $4\frac{1}{2}$ లక్షల రూపాయిల దొంగనోట్లు, కొంతవరకూ తయారుచేయబడినవి దొరకినవి.

ఈ కేసులో పోలీసువారు తణుకు మేజిస్ట్రేటు గారి ఎదుట 1. నడిమెట్ల సాంబయ్య, 2. నడిమెట్ల రామిరెడ్డి, 3. నడిమెట్ల సత్తిరెడ్డి, 4. నడిమెట్ల వీరరెడ్డి, 5. సత్తిరెడ్డి, 6. ఏలూరు భైరవమూర్తి, 7. చింతా సోమిరెడ్డి, మరొకనిమీద ఛార్జీషీటు దాఖలుచేసి, చింతా సోమిరెడ్డిని తప్ప మిగిలినవారినందరిని అరెస్టు చేసి రిమాండులో నుంచినారు. ఈ ప్రయత్నమునకంతకూ మూలకారకుడని తలపబడుచున్న చింతా సోమిరెడ్డి పరారై, యింతవరకు పోలీసువారికి దొరకలేదు. ఈ కేసు స్పెషల్ పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ [illegible]. అప్పయ్యనాయుడుగారు దర్యాప్తు చేయుచున్నారు.

ఏలూరులో స్టాండర్డు క్లాతు డిపో

ఏలూరు, ఆగస్టు 25:—

మద్రాసు రాష్ట్రీయ చేనేత పారిశ్రామికుల సహకార సంఘము వారిచే, ఈ పురమందు స్థాపింపబడిన, చేనేత స్టాండర్డుక్లాతు విక్రయశాలకు శంకుస్థాపనయు ఈ జిల్లా కలెక్టరు శ్రీ కా॥ బి॥ టి. ఎస్. రాజమయ్యగారు ప్రారంభించినారు తీసి.

[illegible] గారు శ్రీ [illegible] గారు [illegible] నూలు [illegible] స్టాండర్డుక్లాతు విక్రయశాలకు ప్రారంభోత్సవము జరిపిరి.

ఏలూరులో ప్రసూతి శిశుసంరక్షణ కేంద్రము

ది॥ బ॥ మోతే గంగరాజు జమీందారుగారి భూరివిరాళం

(మా విలేఖరుల వద్దనుండి)

ఏలూరు, ఆగస్టు 25:—

ఏలూరు పురపాలక సంఘము వారిచే క్రొత్తగా నెలకొల్పబడిన ప్రసూతి శిశు సంరక్షణకేంద్రము నేటియుదయం యిదివరకు మ్యునిసిపలు హెల్త్ఆఫీసుగా యుండిన భవనమందు పురపాలకసంఘాధ్యక్షులగు శ్రీ రావు సాహెబు దామరాజు వెంకట్రావు పంతులుగారి సతీమణి శ్రీమతి కమలమ్మగారిచే ప్రారంభింపబడెను. ఈ కేంద్రమునందు ప్రస్తుతము నల్లురుస్త్రీలు ప్రసవించుటకు వలయు ఏర్పాట్లు గావింపబడినవి.

ఈ ఏర్పాటు చాలదుగాన అచిరకాలములోనే కనీసము 12 గురు స్త్రీలకు ఏర్పాట్లు చేయుటకు వీలగునట్లు ప్రసూతి కేంద్రమునకు భవనము నిర్మించుటకు శంఖుస్థాపన మహోత్సవము నేటి యుదయమున వ. గోదావరిజిల్లా కలెక్టరు శ్రీ కా॥ బి॥ టి. యస్. రాజమయ్యగారిచే గావింపబడెను.

శ్రీ కలెక్టరుగారు శంఖుస్థాపన చేయుచూ, వైద్యోన్నతిగా నీ విషయమున దీక్షవహించి పనిచేయుటవలన తప్పక కేంద్రము అచిరకాలములోనే నిర్మింపబడగలదని ఆశించుచుండుటనియూ, ఈ కేంద్ర నిర్మాణము అంతయూ శ్రీ ది. బ. మోతే గంగరాజు జమీందారుగారు పూనికొని, స్వర్గీయురాలైన తమ భార్య శ్రీమతి మోతే సోమమ్మ జమీందారిణి పేరట నొక శాశ్వతస్మారకచిహ్నము నెలకొల్పెదరని ఆశించుచున్నామనియూ నుడివిరి.

శ్రీ గంగరాజు జమీందారుగారు తాము ఇందులకు రూ 10000/- విరాళ మొసంగి నిల్పయించినట్లు దెల్పిరి.

తిరుపతిలో రేషనింగు

సెప్టంబరునుండి అమలులోనికి వచ్చును

తిరుపతి, ఆగస్టు 25:—

తిరుపతిలో బియ్యము, కిరోసిను రేషన్ పద్ధతిప్రకారము, విక్రయింప ఏర్పాటు లొనర్ప ఒకకమిటి యొన్నుకొనబడును. సెప్టెంబర్ మొదటితేదినుండి తిరుపతిలో రేషనింగు అమలులోనికివచ్చునని తెలియుచున్నది.

తిరుపతి పట్టణములో బియ్యము యిక 15 రోజులకుపై స్టాకున్నదట. కాని బయట ప్రదేశములనుండి బియ్యము కొనుటకు పోవుచుండు ఇచ్చటికి వచ్చినందువల్ల ఈ నగరవాసులకు సష్టయినిమయమై కీడ్చుకొనుచున్నది. అన్ని స్టోర్సులోను, వీధివారి దుకాణములోను బియ్యము యిచ్చుచున్నారు. కాని అధికకష్టముతో కొనవలసియున్నది. సెప్టెంబరు 15 వ తేదికి పైగా క్రొత్త కోటలు మొదలగును. అప్పుడు పిల్లకు కొంచము బియ్యపు సమస్య తీర్చనని ఊహింపబడుచున్నది.

తిరుపతిలో స్టాండర్డు గుడ్డలు 6 మాసములలో అమ్మబడుచున్నది. మొదటికొరి వచ్చిన 1-6-2 గుడ్డలు మొత్తము అమ్మివేయబడినది. ఇప్పుడు వేరు రకమైన స్టాండర్డు గుడ్డలు అమ్మబడుచున్నవి.

శ్రీ యస్. యస్. వరదాచారిగారి అలవెన్సు

తిరుపతి, ఆగస్టు 24:—

మాజీ పార్లమెంటరి కార్యదర్శి శ్రీ. యస్. యస్. వరదాచారిగారికి మదరాసు ప్రభుత్వమువారు డిటెన్యు అలవెన్సు యిచ్చుటకు నిరాకరించిరని తెలియుచున్నది.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, ఆగస్టు 28:—

(రు 81 పౌ॥ బా॥ 1-కి ఎక్సు లోస్టాగిడ్డంగులు)

క్రొత్తరకం మెషిన్‌పప్పు	ఆఫీసురకం	
,, ,, ,,	84-0-0	86-8-0
,, బజారుధర ,,	88-0-0	90-0-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి చెక్కురకం	స్టాపలేదు	
ఎక్స్‌పెల్లర్	164-0-0	
టిన్‌కాయనూనె 88 పౌనులు గల డబ్బా 1-కి	15-8-9	
ఆనుదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వరకం	195-0-0	
చక్కెర		
కాన్పూరు	48-15-3	46-5-9

బంగారు వెండి ధరలు

చెన్నపురి, ఆగస్టు 28:— 1-0 x o.

పవరను 1-కి	(తోకు ధర)	51-6-0
పవరను 1-కి	(చిల్లర ధర)	51-8-0
పెట్లా బంగారు	(తులం)	71-8-0
గోల్డు నూసా తులము 1-కి		70-12-0
వీసు పంచి తులము 100-కి	(రెడి)	109-0-0
వెండి తులం 1-కి		1 2 0

ఇండియా టీ అభివృద్ధి

పదిలక్షల యకరాలలో పదిలక్షల కార్మికులు

ఇదివరలో రేయాకు తోటలు యుండుమింత పదిలక్షల యకరములు భూమిని ఆక్రమించాయి. వీటిలో పదిలక్షలమంది కార్మికులు కాలు సుఖంగా సుఖతోషంతో పనిచేస్తూవున్నారు. ఎక్కడెక్కడ రేయాకుతోటలు పెరుగుతున్నవో అక్కడ మీకు కూలీల క్రొత్తసమాజం దొరుస్తారు: ఎందుకోతగంగే ఒకరకాల జీవితము. ధర్మాలకు రెండిన మనుష్యులు అన్నదమ్ములవలె ఒక్కచోట వుంటున్నారు. కలసి మెలసి పనిచేస్తూవున్నారు. ఇండియా టీని మీరు విరివిగా సేవిస్తూవున్నప్పుడే దాని ఫలితంగా—కష్టపడుచేస్తున్న కార్మికులు సుఖదాయకముగా జీవించడానికి అవకాశం ఏర్పడుతుంది. టీని తాగడానికి అలవాటుపడి మీ కూలి సోదరులకు సహాయపడండి.



"ఇండియా టీ ప్రగతి" అనే పేరుగల పుస్తకం మీరు చదివితే పురాతన ప్రసిద్ధవారసత్వ శిల్పకళ, పానీయము యొక్క క్రమబద్ధమైనకథ అంతా బాగా బోధపడుతుంది. మీరీపుస్తకమును కత్తిరించి, పేరు, చిరునామావిడి అక్షరాలలో వ్రాయండి. కమిషనర్ ఫార్ ఇండియా, ఇండియన్ టీ మార్కెట్ ఎక్స్‌పాన్షన్ బోర్డు, పోస్టు బాక్సు నంబరు 2172, కలకత్తాకు పంపితే మీ రీవిన్న పుస్తకమును ఉచితముగ పొందగలరు.

ఇండియా టీ

ప్రపంచ ప్రముఖ పానీయము

ఇండియన్ టీ మార్కెట్ ఎక్స్‌పాన్షన్ బోర్డువారిచే ప్రకటింపబడినది

ఇండియన్ తేయాకులలో శ్రేష్ఠమైనది



ఉత్తేజకరమైనది

నేడదీర్చును

జా కూజు, తెల్లని లేబిల్ అండ్ టీ గిరిల్



నాణ్యదర్శమే యోగ్యదూ ప్రధానమైనది.

టోష్ టీ

A. TOSH & SONS CALCUTTA



మీ రేజర్లు బ్లేడుల ఖర్చు తగ్గించుటలో కలసిన సమయం యిదివరకే వచ్చింది.

రీగల్ వండర్ స్టోర్

[illegible] పెరుగుతుంది. [illegible] లాభించింది. మీరుకూడా ఎందుకు లాభం పొందకూడదు?

రీగల్ వండర్ స్టోరు 3 సైజులలో దొరుకుతుంది.

చిన్నసైజు ($2\frac{1}{4}$") 1-కి అణాలు 8/- పెద్దసైజు (3") 1-కి రూ. 1/-

(పోస్టులో 3 స్టోర్సు వరకు పోస్టు పార్సిల్ చార్జి రు. 0-3-0 లు అధికం.)

మంగలికత్తులకు రీగల్ వండర్ స్టోరులు:- (4" × $1\frac{1}{2}$") ... 1-కి రూ. 1/8/-

(పోస్టు పార్సిలుకు రూ. 0-8-0 లు అధికం.)

రీగల్ యేజన్సీస్, ఆర్మినోడ్డు, వెల్లూరు. (ఉత్తర ఆర్కాటు.)

మీకు జీర్ణశక్తి బాగుగా యుండినచో, మీరు హాయిగా భుజింతురు. మీకడుపు ఆరోగ్యస్థితిలోనుండి సరిగా పనిచేయునప్పుడే జీర్ణశక్తి బాగుండును.

లేని మీకడుపు సరిగా పనిచేయనప్పుడు, అజీర్ణము తోర్పడును. కడకడనులబాధ ఉత్పత్తి యగును.

బైసురేటెడ్ మగ్నీషియా 'Bisurated Magnesia' అజీర్ణమును క్షణములలో పోగొట్టును. మామూలు జీర్ణశక్తి చేకూర్చును.

బైసురేటెడ్ మెగ్నీషియా

S. I. 4

సుఖప్రసూతి

ఇది గర్భిణులకు పరమబంధు. ఆకస్మిక దోషమును, గర్భస్రావము మున్నగు విపత్తులను పరిహరించి సుఖప్రసవమును కలిగించును. తల్లిశిశువుల ఆరోగ్యమును సంరక్షించును. గర్భసంరక్షణ శైథిల్యములలో అద్వితీయమైనది.

మలబార్ ఆయుర్వేదిక్ స్టోర్సు
101 బ్రాడ్వే, మద్రాసు.

Sunshine
సన్‌షైన్ గ్లాక్సో

మీ బిడ్డల రక్షణకు

బిడ్డల ఆహారమును గ్లాక్సోలో రికట్సు వ్యాధినుంచి కాపాడు బలమిచ్చు 'డి' కలదు. పాలిపోకుండా కాపాడు లోహమూకూడ కలదు. ఊరకుండ నడవాలన్నదే అదంత ప్రశస్తమైనదిగా పరిగణింపబడింది.

ఏ శీతోష్ణంలోనైన చెడిపోదు

క్రొత్తగా మరియు భద్రంగా ఉండుటకు

మామూలు పాలు త్రాగలేకపోయిన బిడ్డలకు అజీర్తి, విరేచనాలు, కడుపుబ్బరాలు, శైథిల్యములనుండి కాపాడును. మంచి పుష్టి అన్నింటిలో రాయికుతుంది.

ఇది ఉచితముగా పంపబడును.

G6

ఇండియాలో అంతటా సరళధారాళంగా దొరుకుతోంది

ఈస్ట్ అండ్ వెస్ట్ లో భీమా చెయ్యండి

అమలులోనున్న జీవితభీమా	రు. 2	కోట్ల
ఎకౌంట్ల మొత్తం	,, 43	లక్షల
రాబడి	,, 10	లక్షల
జీవిత నిధి	,, 35	లక్షల
కొల్లించిన క్లెయిములు	,, 20	లక్షల

దీర్ఘాయుధరంగల గొప్ప భారతీయ భీమాసంస్థ

ఈస్ట్ అండ్ వెస్ట్ ఇన్‌స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్
ఈస్ట్ అండ్ వెస్ట్ బిల్డింగ్ అపోలో స్ట్రీట్, బొంబాయి.

త్వరలోనే అన్ని, వస్తు, వాణిజ్య భీమా శాఖలలో పని ప్రారంభించనున్నది.

కాశ్మీర్ దగ్గులమోహనివారిణి

CATARACT
కాటరాక్టు

Dregon's EYE-CURE (Regd.) యింతకాలము నుండి యున్న కంటి పొరకును యితర కంటికబ్బు లకు గ్యారంటీ అయిన కామధం. చేసకుచేలు దీని సుగాన్ని పొందారు. అపాయకరమైన ఆపరేషను అక్కరలేదు.
బుడ్డి 1-8 రు. 2/- పోస్టేజి అదనాలు 10/-
KAMALA WORKS,
Panchpota, Bengal.

ఇంటర నేషనల్ కెమికల్ ప్రాడక్ట్సు కంపెనీ,
24, ముసల్‌మాన్ పారలేన్, కలకత్తా.
దినవారీకి: మాన్యుఫాక్చరర్లు:—
బైనీస్ బ్లూ (సర్కిల్ బ్రాండ్), వర్ మిలియన్ (కుంకం), రెడ్ లెడ్, ప్రమ్యన్ బ్లూ (ఆయిల్ సోల్యుబుల్), క్రోం కలర్లు, డ్రై పెయింటు కలర్లు.
ఖనిజములు, రసాయనముల డీలర్లు:
International Chemical Products Co.,
Telegrams: Sendurwala, Phone: B.B. 5285.

రు. 1500 లు బహుమతి
సిద్ధశక్తికవచం

దీనిని ధరించినచో శత్రువులు మైత్రులై మిమ్ము ప్రేమింతురు. వ్యాపారంలో లాభం, వ్యాజ్యం, పరీక్షలలో జయం, ఆరోగ్యాభివృద్ధి, మంచి ఉద్యోగం, ప్రేమ వ్యవహారాల్లో జయం కలుగును. దుష్టగ్రహాల శక్తి నశిస్తుంది. పేరుప్రతిష్ఠలు కలుగును. యిష్టం వచ్చిన పెళ్లి జరుగుతుంది. పిల్లలు లేకుండా వున్నవారు పిల్లలు కావాలను కంటే, స్త్రీ ఒకటి, పురుషుడొకటి కవచం ధరించాలి. వెల రాగికేసుది. రు. 1-15-0 (మూడు రు. 5/-) వెండికేసుది రు. 2-12-0 బంగారు కేసు. రు. 5-15-0. ప్రత్యేకం నెం. 5 రు. 6-12-0. పోస్టేజి వేరు.
ఇది బూటకమని ఋజువుచేయువారికి రు. 1500/-లు బహుమతి. గుణం లేకపోతే బదీరు హామీచేయబడును. 2 (2-79)
RISHI JOTISH ASHRAM,
Halka No. 22, (A. P.) Amritsar.

బహిష్టు—సహజరణంవల్లనైనా, నిలుపకలడి గానిలుచిపోయినచో "కుమారి" (లిక్విడ్) గ్యారంటీగా, హానిలేకుండా, ఉత్తమప్రకారంగా ఋతుస్రావమును చేయార్చును. సంతానవిరోధానికికూడా పనిచేస్తుంది. రూ. 3/-, పోస్టేజి 12 అ. వేరు. మొండి వ్యాధులకు ప్రత్యేకమందు రు 5/-. వి. పి. అ. 12. వేరు.
Mrs. P. DEVEE, F. D. S., (M.A.)
Tollygunge, Calcutta.
స్టాకిస్టులు:—మ్యూరీ & సన్స్, 93 బైరాబజార్ రోడ్, మద్రాసు.

ఆతంకనిగ్రహ మాత్రలు

సేవించి మీ యౌవనమును, సత్తువను, జీవశక్తిని కాపాడుకొనుడు. అర్ధశతాబ్దములు మించి ప్రఖ్యాతిబడసిన ప్రశస్తమైన బలవర్ధకౌషధము.
32 మాత్రల డబ్బీ రూ. 1-0-0.
ఆతంకనిగ్రహ ఫార్మసీ
26, బ్రాడ్వే, మద్రాసు.
ఏజెంట్లు:—శ్రీనివాస మెడికల్ స్టోర్సు, బెజవాడ. రాధాకృష్ణ మెడికల్ స్టోర్సు, ఏలూరు. ఆనంద ఫార్మసీ, మచిలీపట్టణము. ఆర్. ఎస్. శర్మ, బుక్ సెల్లరు, రాజమండ్రి.

కర్పూరారిష్ట

అంటువ్యాధుల రోజులలో, కలరా, అజీర్ణానికి ప్రశస్తమైన ఔషధం.
వెల రు. 0-12-0. పోస్టేజి రు. 0-9-0.

కస్తూరి - కల్ప - రసాయనం

కస్తూరికలిసిన, ఔషధం. లైఫస్, లైఫాయిడ్, ఉష్ణము, స్మారకము తప్పుట, మూర్ఛలు మొదలగువాటికి ప్రశస్తమైనది.
వెల రు. 1-8-0. పోస్టేజి రు. 0-9-0.
KAVIRAJ
N. N. SEN & CO., LTD.,
AYURVEDIC, CHEMISTS, DRUGGISTS & PHYSICIANS.
18/1&19, Lower Chitpur Road,
CALCUTTA.

పండితశిఖామణి కాశీనాథశాస్త్రుల వారి
క్షీరవర్ధని
స్త్రీపాలు సమృద్ధిచేయును, అస్వస్థదోరుకును అమోఘమైనది. విజయవాడ.

సరస్వతీ పాకెట్ డిక్షనరీ

బజారులో నున్న ఈ మాదిరి నిఘంటువులలో శ్రేష్ఠమైనది. సుమారు 17,000 ఇంగ్లీషు మాటలకు తెలుగర్థములు నిఖరముగా వ్రాయబడినవి. ఇది చేతనున్నవారికి సాధారణముగా పెద్ద నిఘంటువుల అక్కరగ ఉండదు. హైస్కూళ్లలో చదువు బాలబాలికలకు, ప్రైవేటుగా ఇంగ్లీషు నేర్చుకొనువారికి, టీచర్లకు, మిగుల ఉపయోగకరము. పాకెట్ సైజు. నీట్ బైండింగు. 665 పేజీలు. గిల్టుకాలిక్కో. వెల రు 1-8-0.
వివరములకు:—సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి, అని వ్రాయండి.

మదరాసు రేషనింగు

(1-వ పేజీ తరువాయి)

యిబ్బందిని లేకుండా యుండుటకు యిది నిలవగా యుంచబడును. దుకాణదారులకు సప్లయి చేయుటకు ప్రభుత్వ గిడ్డంగులు ప్రస్తుతం సెంట్రలు చేరువనొకటి, సంగంబాకంలో నొకటి యేర్పాటుచేసిరి. మైలాపూరు ట్రిప్లికేనుల మధ్య నొకటి, పరవువాకంలో నొకటి త్వరలో ఏర్పాటు చేయబడును. క్రమేణ ఏడు సర్కిల్సులో ఏడు యేర్పాటుచేయబడును.

గృహస్థులు రేషనుకార్డులు తమ యిష్టం వచ్చిన దుకాణంలో రిజిస్టరుచేసుకొనుటకు అనుమతించబడెను. ఇదివరకున్న పద్ధతి ప్రకారం ఖాతాలు చెడకుండుటకు అట్లు చేయబడెను. బియ్యంరకంగూడ అట్టే మార్పులుండకుండ, ప్రజ లలవాటుపడినదే సప్లయి చేయుటకు యేర్పాటు చేయబడెను. ఖాతాదారులు తమ కేరకం కావాలో దుకాణదారునకు చెపితే అతను ఆరకం ప్రభుత్వ గిడ్డంగులలో తెచ్చుకోవచ్చును. ప్రస్తుతానికి ప్రభుత్వంవారు రెండు రకాల ఉప్పుడు బియ్యం, ఒకేరకం (మొలకొలుకులు) పచ్చి బియ్యం సప్లయి చేయుదురు. ఎనుమతి చేయబడు జిల్లాలలో సరకు సరిగా చేరు పుడు ఇన్‌స్పెక్టరులు అప్పుడే నియమింపబడిరి. ఇకముందు చెడ్డ సరకు మదరాసునకు రాకుండ తగు యేర్పాటులు జరిగినవి. రెండుసారులు మిల్లులో ఆడించేబియ్యము సప్లయిచేయుటగూర్చి ఆలోచనలో నుంది.

మతవిధులు

మతవిధులకు, పెండ్లిండ్లకు, శ్రాద్ధాలకు ముఖ్యమైన కార్యాలకు గృహస్థులు బయటవారిని భోజనానికి పిలుస్తే కావలసిన అధిక బియ్యం రేషనింగు ఆఫీసరు నడిగితెచ్చుకోవచ్చు. రేషనింగు నివ్వడ్డ మతవిధులేవో యే కార్యానికి యెంతమందిని ఆహ్వానించవచ్చునో నిలువ సప్లయిను కమిషనరు నిర్ణయించి జారీచేయుదురు. అట్టి కార్యాలకు రేషను ఇవ్వవేరు, నిలవ సరకును బట్టియుండును. ప్రతి నెల ఆరీతిగా యెంత యెక్కువ యివ్వబడుచున్నదో అధికారులు లెక్కలు తనిఖీ చేసి హెచ్చించుటగాని చేయుచుందురు.

నెల జీతాలవారు నెలకోసారే రేషనులు పుచ్చుకొనుటట్లు నిబంధనలు మార్చుట గూర్చిగూడ ఆలోచింపబడు చున్నది.

1943 సం॥లో రిజిస్టరయిన సహకార సంఘములకు, బియ్యం సప్లయి చేయరాదని ప్రస్తుతం నిబంధనలలో గలదు.

1943 సం॥లో రిజిస్టరయిన సహకార సంఘములకు అంతకుముందు రిజిస్టరయిన సంఘాలతోపాటు సౌకర్యము లీయబడును.

250 మందిగాని అంతకు మించి కాని ఉద్యోగులు గల సంస్థలు (ఎస్టాబ్లిషుమెంటు) చిల్లర దుకాణంగా నెంచబడి ప్రభుత్వ గిడ్డంగులనుండి సరాసరి సరకు తెచ్చుకొనుటకు అవకాశ మివ్వబడును.

1443 సం॥ న ఎసంపియులు సర్వీసులనుకటువంటి సంస్థలు కార్యాలయములు 250 మందికి తక్కువ ఉద్యోగులున్నా కూడా చిల్లర దుకాణములుగ నెంచబడును.

స్వంతబియ్యం దిగుమతి

బియ్యంపంట అధికంగా నున్న జిల్లాలనుండి మదరాసు నివాసులు స్వంతపొలాల బియ్యం దిగుమతి చేసుకొనే పెర్మిటులు పద్ధతి యుకుండు కూడ అమలుసంబంధమును. అట్టివారికి గూడ రేషనింగు ఆఫీసరు కార్డులు యిచ్చును. సెప్టెంబరు మాసానికి వారు 4 రాణాలకు మించకుండా తెప్పించుకొనవచ్చును. అక్టోబరునుండి వారి రేషను కార్డులో ఎంత తూలత సూచింపబడినదో అంతవరకే తమ జిల్లానుండి తెప్పించుకోవలసియుండును.

ఇపుడు 3 నెలలకోసారి పెర్మిటు యిచ్చినను, మూడునెలల సరకు మొత్తంగా ఒకసారి (12 మణుగులు) తెప్పించుకొనుటకు వీలుండదు. రేషనింగు ఆఫీసరు జిల్లాకలక్టరునకు పెర్మిటులు గలవారికంతే రేషను పనిచేయగలదో తెలియజేయును. కలక్టరు పెర్మిటులను అక్టోబరునుండి సవరించును. అధికంగా దిగుమతి చేసుకోదలచినవారు రేషనింగు ఆఫీసరుకి కారణాలు తెల్పుచు దరఖాస్తు పెట్టుకోవలెను. స్వంత బియ్యం రావడం ఆలస్యమయితే, రేషనింగు ఆఫీసరువద్ద తాత్కాలికంగా రేషను కార్డు పొందవచ్చును. కాని దిగుమతి సరకు చేరినదనగ, రేషను తూలత గమనించి, అది ఖర్చయిన తరువాతకాని రెండోసారి రేషను కార్డు యివ్వరు.

జిల్లాకలక్టరులు ప్రతివారికి పరఖాస్తు పెట్టిన మూడు రోజులలోను, ప్రతివారికి 10 రోజులలోను పెర్మిటులు యివ్వవలెనని ఉత్తరువు చేయబడిది.

మదరాసు-ఒరిస్సాల హైడ్రో ఎలక్ట్రిక్ స్కీము

యుద్ధానంతరం పని జరుపుటకు ప్లానులు

ఢిల్లీ, ఆగస్టు 28:—

మదరాసు-ఒరిస్సా రాష్ట్రాల సరిహద్దునందు 2 రాష్ట్రాలకు ఉపయోగపడేటటువంటి హైడ్రో ఎలక్ట్రిక్ స్కీము యుద్ధానంతరం ప్రభుత్వంవారు ప్రారంభింపతలపెట్టిరి. దీనివివరములను కేంద్ర ఇరిగేషను బోర్డువారు ప్రకటించిరి. ప్రారంభపుసర్వేజరుగుచున్నది. దీనిఖర్చు మొత్తం రూ. 2,25,00,000.

పైకారా హైడ్రో ఎలక్ట్రిక్ సిస్టము నందు ముకుర్తి రిజర్వాయరులో ఎక్కువ నీరు నిలువచేయుటకు వేరొక స్కీము గలదు. ఇది రూ 1,00,000 ఖర్చగును. ఇది 1944 జనవరి జూనులమధ్య ప్రారంభించబడును. యుద్ధం ముగియువరకు నిలిపియుంచరు. దీనివలన ఎక్కువ విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కాగలదు.

శ్రీ॥ శ్రీ॥ ఎం. సి. రాజాగారు

మద్రాసు, ఆగస్టు 27:—

మదరాసు గవర్నరుగారు దివానుబహదూరు ఎం. సి. రాజాగారి మరణమునకై ఎంతయు విచారించుచు ఒక ప్రకటన గావించిరి. వీరు 1883 లో జన్మించి, క్రిస్టియను కాలేజీలో చదువుకొని, నిమ్నజాతుల ఉద్ధరణకు పాటుబడిరి. ఇండియా మంత్రి వద్దకునిమ్నజాతుల రాయబారమునకు నాయకత్వం వహించిరి. 1919లో మదరాసుశాసన సభ్యులుగ నియమింపబడిరి. అప్పటినుండి వివిధప్రజా సంస్థలలో పనిచేసిరి. 1927 లో కేంద్రశాసనసభ్యులుగ నియమింపబడిరి. సైమను కమిషను సభ్యులుగనుండిరి. 1937 లో మదరాసు అసెంబ్లీకి ఎన్నుకొనబడి, పర్కే వి, రెడ్డినాయుడుగారి ప్రభుత్వంలో మంత్రిగనుండిరి. యుద్ధం ప్రారంభం కాగానే వీరు యుద్ధకృషికి తోడ్పడిరి. సేవనలు డిఫెన్సు కౌన్సిలు సభ్యులుగను, జాతీయ గుర్తుధరంగం రీజియనలు లీడరుగనుండిరి. వారి బహువిధ సేవను గవర్నరుగారు కొనియాడిరి.

నూతన పట్టభద్రులు

మదరాసు విశ్వవిద్యాలయం సప్లిమెంటరీ పట్టప్రదానోత్సవం డా॥ ఎ. లక్ష్మణస్వామి మదల్యారు, అధ్యక్షతను 27 తేదీ జరిగెను. 244 గురు స్వయంగా డిగ్రీలు పుచ్చుకొనిరి. అందు 50 మంది స్త్రీలు డిగ్రీలు పుచ్చుకున్నవారి సంఖ్యలు (స్త్రీలు బ్రాకెటులో) బి. ఎల్. 67 (1) ఎల్. టి. 51 (36) ఎం. ఎ. 55 (13).

స్వయంగా రాకుండా పోస్టుద్వారా పుచ్చుకొన్నవారు, మొత్తం 253. అందు బి. ఎల్. 69 ఎల్. టి. 112, ఎం. ఎ. 81 అందరు మొత్తం 476.

శ్రీ కళ్యాణసుందరంగారికి సన్మానం

మద్రాసు కార్పొరేషనువారు సోమవారం 30 తేదీ సాయంత్రం 5-15 గం॥ కప్పున ఫిలహార్మోనిక్ సభలో శ్రీ టి. వి. కల్యాణసుందరం ముదల్యారుకు సన్మానపత్రం సమర్పిస్తారు.

కుటుంబానికి చాలినన్ని స్వంత బియ్యం దిగుమతి చేసుకో లేనివారు, కావలసిన అదనపు సరకునకు, రేషను కార్డులు పొందవచ్చును.

ఇంట్లో 10 మణుగులకు లోబడి నిలవయున్న సరకు రేషనింగు నిబంధలలో సడలింపబడెను. అంతకు మించియున్నవారికి ఆ సరకు అయిపోయిన పిదప రేషను గాని, పెర్మిటు గాని యివ్వబడును.

చంగల్పటు, ఉత్తరఆర్కాటు జిల్లాలకంటె తక్కువ జిల్లాలయినప్పటికిగూడ, అక్కడనుండి మదరాసు నివాసులు, పైమరకులకు లోబడి స్వంతబియ్యం దిగుమతి చేసుకొనుటకు అనుమతించబడెను.

మదరాసులో పనిచేయుచు వెంపలివాసమున్నవారికి రేషనింగు విధానం అమలు జరుపుటగూర్చి యింకను ఆలోచనయందున్నది. బహుశః అక్టోబరునుండి అమలు జరుగవచ్చును. ఈలోగా ఆ జిల్లాకలక్టరుతో సప్లయి యేర్పాటులు చేయుదురు.

ధరలు — ఉప్పుడు బియ్యం తంజావూరు రకము 1 రూపాయికి 2½ పళ్లు మరియు ఆర్కాటురకం 2 3/8 ప. పచ్చిబియ్యం మొలకొలుకులు 1 రూ॥ 2 3/8 పళ్లు చొప్పున విక్రయించబడును. ఇవేకాక మంచిరకాలు కావలసిన వారికొరకు అధికధరయిచ్చి తెప్పించుటకు ప్రయత్నాలు జరుగును.

రాష్ట్రీయ సలహాసంఘం

ప్రభుత్వంవారికి ఆహారసమస్య విషయం సలహా చేయుటకు రాష్ట్రీయ ప్రధాన కార్యనిర్వాహక సంఘం నియమింపబడునని, అందు అధికారేతరులు ఎక్కువ సభ్యులు చేర్పబడుదురనియు అక్టోబరు 1 తారీఖున తెలిపిరి.

ఖద్దరుసంఘ ప్రతినిధుల సభ

గాంధివర్ధంతికి ఖద్దరు ప్రచారం

బొంబాయి, ఆగస్టు 27:—

ఇండియాలో అన్ని రాష్ట్రాలలోని ఖద్దరు సంఘాల ప్రతినిధులతో నడిచిన సభ యీ వారంలో బొంబాయిలో, జరిగింది. భారతఖద్దరు సంఘం యొక్క అన్ని రాష్ట్రీయ శాఖల కార్యదర్శులను, అన్ని నిర్మాణ సంఘాల వర్కరులలో ప్రముఖులను యీసభకు వచ్చారు. ప్రభుత్వంవారు చేసిన పత్తి-బట్టల కంట్రోలు ఉత్తరువు భారత ఖద్దరు సంఘంయొక్క పని మొదలైన విషయాలను గురించి వీరు చర్చించారు. భా. ఖద్దరు సంఘానికి యిప్పుడు అధ్యక్షుడు గావున్న జెరాజనీగారు గత వత్సరంలో జరిగిన ఖద్దరు నిర్మాణ విక్రయాదుల వివరాలను సభ్యులకు తెలియజేశారు. 1942 ఆగష్టు నెలనుంచి ప్రభుత్వంవారు జరుపుకున్న చర్యలవల్ల భా. ఖ. సంఘానికి ఎనిమిది లక్షల రూపాయలు నష్టంవచ్చింది అని వీరు చెప్పారు.

1943 అక్టోబరు నెల 10 వ తేదీ గాంధి మహాత్ముని వర్ధంతిదినము గనుక యీ సంవత్సరం సెప్టెంబరు నెల 25 వ తేదీ మొదలు అక్టోబరు నెల 10 వ తేదీవరకున్ను దేశమునం దంతటను నొప్పయెత్తున ఖద్దరు ప్రచారమును జరుపవలెను. ఖద్దరును విస్తారంగా విక్రయించవలెను. ప్రజలలో మిక్కిలి హెచ్చుమంది ఖద్దరును కొని వుపయోగించేలాగు ప్రోత్సాహపరచవలెను. ఖద్దరుప్రదర్శనములను జరుపవలెను అని సభవారు నిశ్చయించారు. 1943 సెప్టెంబరునెల మొదలు ఆరునెలల వరకున్ను ఖద్దరునిర్మాణము అధికంగా జరగడంకోసం సభవారు కార్యక్రమమును కూడా సిద్ధపరిచారు.

గుంటూరు కాంగ్రెసువాదులకు శిక్షలు

గుంటూరు, ఆగస్టు 27:—

గుంటూరు సబు డివిజనల్ మేజస్ట్రేటు గారు నిన్నటి రోజున గుంటూరు పట్టణ కాంగ్రెసు మాజీ కార్యదర్శి శ్రీయుత పొత్తూరి రామచంద్రరావు, పి. వెంకటేశ్వరరావు (విద్యార్థి) గార్లను వరసగా ఒక సంవత్సరము, ఆరు నెలలు, కఠిన శిక్ష విధించిరి వీరి మీద ఆరోపణ యేమనగా నిషేధకరమైన పత్రములు వీరి స్వాధీనములో నున్నవని పోలీసువారి చార్జి.

రామచంద్రరావుగారికి ఒక సంవత్సరము, వెంకటేశ్వరరావుగారికి 6 నెలల కఠిన శిక్ష విధించిరి. ఇద్దరు ప్రస్తుతము గుంటూరు సబు జైలులో నున్నారు.

అహమదాబాదు కాంగ్రెసువాదుల విడుదల

అహమదాబాదు, ఆగస్టు 27:—

1942 ఆగస్టునెలలో అరెస్టుచేయబడిన కాంగ్రెసువారిలో 32 మందిని అప్పటినుంచిన్నీ చెరసాలలలో వుంచారు. వీరిలో కొందరు సబర్మతీ సెంట్రలు జయిలులోను, మరికొందరు నాసిక్ సెంట్రలు జయిలులోను వున్నారు. వీరినందరిని వదలివేయవలెనని అహమదాబాదు జిల్లామేజస్ట్రేటు వుత్తరువు చేశాడు. అహమదాబాదు మునిసిపలు సంఘం అధ్యక్షుడు మణిలాలు చతుర్భాయిషా, ఓక్ట్రాయిలు కార్మిక సంఘం కార్యదర్శి ఖందు భాయి దేశాయి (బొంబాయి ఎం. ఎల్. ఏ) గార్లు కూడా యీ 32 మంది లోను చేరివున్నారు. గనక వీరిని కూడా వదిలేస్తారు.

సరిహద్దుగాంధి

పెషావరు, ఆగస్టు 27:—

సరిహద్దురాష్ట్రం అసెంబ్లీ సెషను యీవారంతో ముగిసింది.

ఖాను అబ్దులగఫూరుఖానుగారి అరెస్టు వారి ఆరోగ్యమునుగురించి ఖాన అబ్దులు రహీంగారు ఒక ప్రశ్న అడిగారు. అన్ని విషయాలను తెలుసుకుంటున్నాము. అవి తెలిసిన తరువాత తెలుపుతాము. అని ప్రధానమంత్రి సర్దారు అవురంగజేబుఖాను గారు జవాబు చెప్పారు.

బెంగాలు ఆహారసమస్య

(1 వ పేజి తరువాయి)

పంపవలెను (2) తలిదండ్రులు లేనట్టివారిని వారిచే వదలివేయబడినట్టివారిని బిడ్డలకు పెంపులకు పంపవలెను. జెల్లీస్ట్రీటులో ఏ. ఆర్. పి. సెంటరులో 150 నుంచి బిడ్డలకు స్థలంవుంది (3) ఆకుపత్రులలోనుంచి పంపించబడినవారిని యితరులకు పేటలలోని సెంటరులలో వుంచవలెను. వీరి వారివారి స్వస్థలాలకు క్రమక్రమంగా తెగలు తెగలుగా పంపించవలెను. అంతవరకున్ను ప్రభుత్వంవారే వీరికి అండ చెక్కుమీద వుండవలెను (4) తమతమ స్వస్థలాలకు పంపివేయబడినవారికి ఆయాస్థలాలలో తిండి పెట్టడానికికూడా యేర్పాటులను చేయవలెను.

ఇదినిజంగా దేవతల వరప్రసాదమే.

"మహాశక్తిదాత"యొక్క అద్భుతశక్తి
కాంగ్రెసుయొక్క సిఫార్సులు

"బాధపడితులైనవారి కందరికి దీనిని సిఫార్సు చేయవలసినదిగా పాఠకులను కోరుచున్నాను."
—కాంగ్రెస్, ఢిల్లీ.

మరా:—యీక్రింది వ్యాసమునుగురించిగాని లేక దానిలో ప్రకటించిన యోగ్యతాపత్రములయొక్క సత్యాసత్యములగురించిగాని యెవరికైన సందేహమున్నయెడల వారు షహజహాన్‌పూరులోని మా ప్రధానకార్యస్థానమునకు విచ్చేసి అన్ని విషయములలోను సందేహనివృత్తి జేసుకొనవలెను.
(పబ్లిషర్)

కొలదికాలముక్రిందట పండిట్ బాహూర్ దత్ శర్మ వైద్యభూషణునకు, భవాల్‌పూర్ నవాబుయొక్క మామగారగు ఖలీఫాహాయత్ మొహమ్మద్ ఖాన్‌గారికిని జరిగిన సంభాషణము "దేశ ఉపకారిణి," యిటీవల ప్రకటించింది. ఒక ముసలివ్వాడు క్వెట్టాతీరాండలయందు వసించు మహాత్మ రత్నగిరి తనకు ప్రసాదించిన ఔషధమును పారబాటున ఒకేసారి పుచ్చుకొనెననియు, దానిఫలితంగా అతడు మూడు వివాహములను చేసుకొనెననియు ఖాన్‌గారు శర్మజీతో చెప్పెనట. శర్మజీ ఆ మహాత్ముని దర్శించినదరు ఔషధముయొక్క ప్రక్రియను తెల్సుకొనగలెను. మేముకూడ యీ ఔషధమును ఆ ప్రక్రియ ప్రకారమే తయారుచేసి, నిరాశజెందిన పేలకొలది వ్యాధిగ్రస్థులకు వాడితిమి.

దానిని వాడినవారు తమకు రెండుదినములలోనే పత్తువ, ఆరోగ్యము చేకూరినదని తెలియపర్చిరి. ఇంద్రియనష్టము, నపుంసకత్వము, పాలిపోవుట, ఆకలి లేకపోవుట, ఉబ్బసము, దగ్గు, కంటిపార, రోమ్మూపడికము, లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులు, అతిమూత్రము రక్తగైరాలున్ను, స్త్రీల ల్యుకోరియా వ్యాధికిన్ని రామబాణంవలె పనిచేయును.

పి. ఆర్. జే. యస్. ఏ. ఎం. బి. యస్. యు., సూపరింటెండెంటు, పెరియార్ డాం జాన్‌విల్లా (మద్రాసు) మహాశక్తిదాత వాడుటవల్ల నాటుమందులలో తనకుగల అపనమ్మకము పోయినదని తూకము 12 పౌలు హెచ్చెననియు తెలిపిరి. రంగూన్‌లోని కే. కే. దత్తగారికి చిరకాలముగానున్న మూలవ్యాధిపోయెను. భోపాల్, రాబర్టు, బాల్మాకండ్, యీ ఔషధము మరణించుచున్న యొకని ప్రాణమును కాపాడెనని తెలిపిరి. బరేలి యందలి ఆర్. యస్. గారికి అతిమూత్రవ్యాధి నిమ్నళించెను. ఆఫ్రికాలోని ఆర్. యస్. నందన్ గారు ప్రపంచమున దీనితో సమానమైన ఔషధములేదని వ్రాసిరి.

పైవారుగాక, కాశ్మీర్ యొక్క గవర్నరు, కే. బి. సి. హెచ్. కరీమహమ్మద్, రాజాబహదూర్ ఆఫ్ కాలింపూరి స్టేట్, మొదలగువారు మహాశక్తిదాతను వేనోళ్ళపొగడియున్నారు. దాని ప్రక్రియమా పేరుతో ఇండియాగవర్నమెంటువద్ద రిజిస్టరుకాబడియున్నది.

తయారుచేయు విధము:— 20 తులా స్వచ్ఛమైన ఉక్కుపొడి, 1 రు. స్వచ్ఛమైన నల్లనాభి, 1½ మామ భీమసేని కర్పూరము ఘృతకుమారి రసంలో కల్పినూరి 5 శేర్ల పెడకలతో పుక్కము చెయ్యవలెను. దానిని ఒక తులం హరతాళపర్కి, 1½ మామ భీమసేని కర్పూరముతో కల్పి నూరి మరల పైవలెనే పుక్కము చేయవలెను. మూడవసారి ఒకతులని శుద్ధిచేసిన పాదరసము, 1½ భీమసేని కర్పూరము మామచేర్చి నూరి నాల్గవసారి ఒక తులా స్వచ్ఛమైన గంధకాన్లుసారం, 1½ కర్పూర్ భీమసేని మామచేర్చి పుక్కము చేయవలెను. మరల పైనాల్గువిధములు తిరిగి నాల్గేసిసార్లు చేయవలెను. అనగా మందును మొత్తము 16 సార్లు పుక్కము పెట్టవలెను. దానిని ఎండబెట్టి, సరికిసరి "ఇంద్రబాగు" చేర్చి, ఒక ఇనుప చెనుముమీద కాల్చి, "ఇంద్రబాధు" మసిని తీసివేసి, మందును మెత్తగానూరి, తర్వాత ఒకకుండలో పెట్టి భూమిలో లోతుగా పాతిపెట్టి నాల్గుమాసములు లుంచిన చెనుక తీసి ఉదయం ½ రతి, సాయంత్రం ½ రతి చొప్పున ఔషధమును రోగమునకు తగిన రీతిగా 40 దినములు సేవింపవలెను. ఇతర వివరములు తెలిసినగోరువారు రు 0-1-8 పోస్టు బిళ్లలు పంపుడు. 30 మాత్రాదులు (40 రోజులకు) రు 6-14-0 (ప్యాకింగు పోస్టేజిచేర్చి). విదేశములనుండి తెప్పించుకొనువారు ఆర్డరుతోపాటు 12 షిల్లింగులు మనియార్డరు ద్వారాగాని, లేక పోస్టల్ ఆర్డరు ద్వారాగాని పంపవలెను.

H. O. Shahjahanpur.

The Manager,
Shyam Chakra Karyalaya (Regd).
No. 407, Cawnpore (U. P.)

Our Agents:—
1. Mr. Raghubir Singh, Sri Guru Nanak Aushadhalaya, Dashasmed Ghat, Benares City.
2. Pt. Nathu Ram Sharma, Maharishi Ayurvedic Karyalaya, Khari Booli, Delhi.

మా ఔషధము పోలిన యితర నకలు మందులకు మోసపోకుడు.
జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

ఖటావ్ సన్నని నూలు అల్లికదారము

విలువగలవిగానూ, నమ్మకమైనవిగానూ దేశమంతటా పేరుగన్నవి.
విచక్షణగలవారందరూ 65 సంవత్సరములు నేటలో నాటిలేని ఖ్యాతి చెందిన ఖటావ్ మిల్లులో తయారగునూలు మాత్రమే కొంటారు.

ఖటావ్ మెకన్జి స్పిన్నింగ్ అండ్ వీవింగ్ కంపెనీ, లిమిటెడ్.,
K. M. 13 బొంబాయి 8.

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.